

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 29, సెప్టెంబర్ 2026 16 పేజీలు



సర్‌తో స్థానికానికి లేటు..!

స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగేనా?

ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం ముగిసి రెండేళ్లు

డిసెంబరులో ఓటర్ల తుది జాబితా.. జనవరిలో ఎన్నికలకు అవకాశం

ప్రజాప్రతినిధులు లేక గ్రామీణ సమస్యలకు పరిష్కారం కరవు

2లో

చొప్పదండి, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టకేలకు కదలిక వచ్చేనా? రెండేళ్లుగా ఎదురుచూస్తున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ముహూర్తం ఖరారవు తుందా? ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఇక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమవుతుందా? ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఇదే చర్చ సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలపై చాలా కాలంగా నెలకొన్న ఉత్కంఠకు త్వరలో తెరపడే అవకాశముందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. డిసెంబరులో ఓటర్ల తుది జాబితాను ప్రకటించి.. జనవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందన్న చర్చ జోరందుకుంది.

పుష్కర పనులు త్వరగా ప్రారంభించాలి

పుష్కరాల కోసం అవసరమైన భూసేకరణను పూర్తి చేయాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష



2లో

మంథని ప్రభాతవార్త: మంథని పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం మంథనిలో జిల్లా కలెక్టర్ పర్యటించి గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు, పుష్కరాల కోసం చేపట్టాల్సిన భూసేకరణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు, రైతులతో పుష్కరాల అవసరాలకు సంబంధించిన ఎండోమెంట్, ఇరిగేషన్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.



2లో

బండి సంజయ్‌కు బీజేపీ పగ్గాలు?

తెలంగాణలో మళ్లీ ఊపందుకోనున్న కమలం..

ఢిల్లీలో టీబీజేపీ నేతల భేటీతో విస్తృత చర్చ.

జీహెచ్ఎంసీ ఎన్నికలలోపు పగ్గాలు మార్పు?

కరీంనగర్, ప్రభాతవార్త : తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పుపై మరోసారి చర్చ మొదలైంది. త్వరలో జరిగే జీ హెచ్ఎంసి ఎన్నికలతో పాటు మరో రెండేళ్లలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని ఇప్పటినుంచి మరింత బలోపేతం చేయడానికి అధిష్టానం చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్రరావు కొనసాగుతున్నప్పటికీ.. మరోసారి బీజేపీ రాష్ట్ర పగ్గాలను ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు అప్పగించే అవకాశం ఉందన్న ప్రచా రం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అయితే ఈ ప్రచారంపై పార్టీ అధిష్ఠానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఢిల్లీలో జాతీయ బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో తెలంగాణకు చెందిన బీజేపీ ముఖ్య నేతలు సమావేశం కావడం ఈ చర్చకు మరింత ఊతమిచ్చింది. ఈ సమావేశంలో వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రంలో అధికారంలోకి రావడ మే లక్ష్యంగా, తెలంగాణలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాబోయే ఎన్నికలు, సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా రాబోయే జీహెచ్ఎంసీ, ఎమ్మెల్సీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ తదితర ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచుకోవడంపై అధిష్ఠానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

వివాహేతర సంబంధం...

యువకుడి దారుణ హత్య

ఎస్సారెస్పీ కాలువ వద్ద కత్తితో దాడి

పక్కా పథకంతో హుజురాబాద్‌కు రప్పించి ఘాతుకం

పోలీసుల అదుపులో నిందితుడు...?





10లో

జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాత వార్త: వివాహేతర సంబంధం ఒక యువకుడి ప్రాణం తీసింది. పక్కా పథకం ప్రకారం స్నేహితుడిని రప్పించి, మద్యం తాగించి అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపిన ఘటన హుజురాబాద్ పట్టణ శివారులో ఆదివారం రాత్రి కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పులపల్లికి చెందిన వడిగె రాకేశ్ (32), అదే గ్రామానికి చెందిన అంబరగొండ ప్రశాంత్‌లు సమీప బంధువులతో పాటు మంచి స్నేహితులు. అయితే, ప్రశాంత్ భార్యతో రాకేశ్‌కు కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది.

సర్‌తో స్థానికానికి లేటు..

మొదటిపేజీ తరువాయి

రెండేళ్లుగా ఎదురుచూపులే..

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యంత చేరువగా ఉండే స్థానిక సంస్థల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీలకు కీలక స్థానం ఉంది. ఆయా మండలాలు, జిల్లాల పరిధిలో ప్రజల సమస్యలను సంబంధిత పాలకవర్గాల దృష్టికి తీసుకెళ్లడంలో వీరి పాత్ర ఉంటుంది. అయితే గత ఎంపీటీసీ, జడ్పీటీసీ పాలకవర్గాల పదవీకాలం 2024 ఆగస్టులోనే ముగిసింది. అప్పటి నుంచి కొత్త పాలకవర్గాల కోసం గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానిపై స్పష్టత లేకపోవడంతో ఆశావహులు, రాజకీయ పార్టీల నాయకులు సైతం అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికలు పూర్తవుతాయని పలుమార్లు ప్రచారం జరిగినా.. వివిధ కారణాలతో ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో గ్రామస్థాయిలో రాజకీయంగా చురుకైన నాయకులు తమ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత లేకుండా ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

సర్ ప్రక్రియతో మరింత జాప్యం

స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన ఓటర్ల జాబితా ప్రక్రియలో భాగంగా చేపట్టిన సర్ ప్రక్రియ కూడా ఎన్నికల నిర్వహణపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. సర్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతోపాటు.. కొందరు ఓటర్లు అందుబాటులో లేకపోవడం, మరికొందరు ప్రక్రియలో పాల్గొనకపోవడం వంటి కారణాలతో నిర్దిష్ట వ్యవధిలో ప్రక్రియ పూర్తికాలేదు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో గడువును పొడిగించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం సర్ ప్రక్రియను పూర్తి చేసిన నేపథ్యంలో సేకరించిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంది. అభ్యంతరాలు, సవరణలు తదితర ప్రక్రియలు పూర్తిచేసి తుది జాబితాను ప్రకటించాల్సి ఉంటుంది. డిసెంబరులో ఓటర్ల తుది జాబితా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం స్థానిక సంస్థల ఎన్నికల ఆశావహుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

ఎన్నికలు లేక.. సమస్యలు పెండింగ్.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సమస్యలు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు తదితర సమస్యలను ప్రజలు ఎవరికి చెప్పుకోవాలనే ప్రశ్న ఎదురవుతోందని పలువురు పేర్కొంటున్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచులు ఎన్నికైనప్పటికీ.. మండల, జిల్లా పరిషత్ స్థాయిలో ప్రజల తరపున ప్రశ్నించే పాలకవర్గాలు లేకపోవడం లోటుగా మారిందని గ్రామీణ ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా జిల్లా పరిషత్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడం, వాటిని ప్రాధాన్యత క్రమంలో వినియోగించడం వంటి అంశాల్లో జడ్పీటీసీల పాత్ర ఉంటుందని, వారి ఎన్నికలు కూడా పూర్తయితే స్థానిక సమస్యలపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఎంపీటీసీలతో పరిపాలనా సౌలభ్యం..

ఎంపీటీసీలకు ప్రత్యేకంగా పెద్దఎత్తున నిధులు లేకపోయినా.. మండల పరిషత్ పరిధిలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో వీరి పాత్ర కీలకమని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామాలకు దగ్గరగా ఉండే ప్రజాప్రతినిధులుగా ఎంపీటీసీలు ఉంటే చిన్నచిన్న సమస్యలు కూడా సంబంధిత అధికారుల దృష్టికి త్వరగా తీసుకెళ్లే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.ప్రస్తుతం ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి కార్యాలయాల వరకు వెళ్లాల్సి వస్తోందని.. తమకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు పూర్తయితే ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

నవంబరు ఆశలు.. జనవరికి మారేనా?

రాష్ట్ర ప్రభుత్వం నవంబరులోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు కసరత్తు చేసినట్లు గతంలో ప్రచారం జరిగింది. అయితే ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఎన్నికల నిర్వహణలో జాప్యం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు సర్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో మిగిలిన ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.డిసెంబరులో ఓటర్ల తుది జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే జనవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నగారా మోగే అవకాశం ఉందన్న ప్రచారం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఆశావహుల్లో సందడి.

ఎన్నికలపై స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకు మౌనంగా ఉన్న ఆశావహులు కూడా ఇప్పుడు గ్రామాల్లో తమ కార్యకలాపాలను ముమ్మరం చేసే అవకాశం కనిపిస్తోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై ఇప్పటికే పలువురు నాయకులు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ల ఖరారు, నియోజకవర్గాల వారీగా ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల తుది జాబితా వంటి అంశాలపై స్పష్టత వచ్చిన తర్వాత రాజకీయ సమీకరణాలు మరింత వేడెక్కే అవకాశముంది.

ఇకనైనా స్పష్టత వచ్చేనా?.....

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానిపై రెండేళ్లుగా కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు. ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఇక ఎన్నికల షెడ్యూల్ విడుదలపై స్పష్టత వస్తుందని ఆశిస్తున్నారు. డిసెంబరులో ఓటర్ల తుది జాబితా.. జనవరిలో ఎన్నికలు అన్న ప్రచారం కార్యరూపం దాల్చుతుందా? లేక మరింత జాప్యం తప్పదా? అన్నది వేచి చూడాల్సిందే.

బండి సంజయ్‌కు బీజేపీ పగ్గాలు?

మొదటిపేజీ తరువాయి

బండి సంజయ్ హయాంలో దూకుడు

తెలంగాణ బీజేపీలో బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ దూకుడుగా వ్యవహరించిందన్న అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. ముఖ్యంగా యువతను ఆకట్టుకోవడంలో సంజయ్ పాత్ర కీలకం కాగా, ఇప్పటికీ సంజయ్ కి క్రేజీ కూడా విపరీతంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేయడం, ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహించడం, పార్టీ కార్యకర్తలను క్షేత్రస్థాయిలో చైతన్యపరచడం వంటి అంశాలతో బీజేపీకి రాజకీయంగా మంచి గుర్తింపు తీసుకొచ్చారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఘాటైన విమర్శలు చేయడం లో బండి సంజయ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంజయ్ తర్వాత కిషన్‌రెడ్డి రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అనంతరం రామచంద్రరావు పగ్గాలు చేపట్టారు. అయితే బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఏర్పడిన రాజకీయ దూకుడు, పార్టీపై ప్రజల్లో ఏర్పడిన చర్చ ఇప్పటికీ కొనసాగుతోందని ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు.

రామచంద్రరావు నేతృత్వంలో సేఫ్ గేమ్?

ప్రస్తుతం రామచంద్రరావు నేతృత్వంలో బీజేపీ రాష్ట్రంలో స్థిరంగా ముందుకు సాగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం, వివాదాస్పద అంశాలను రాజకీయ అస్త్రాలుగా మలచడం వంటి విషయంలో ప్రస్తుత నాయకత్వం కొంత మెతక వైఖరితో వ్యవహరిస్తోందన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

పార్టీలో ఎలాంటి పెద్ద వివాదాలకు తావులేకుండా సంస్థాగతంగా ముందుకు సాగుతున్నప్పటికీ.. ఇదే వేగంతో కొనసాగితే తెలంగాణలో అధికారాన్ని అందుకోవడం సాధ్యమవుతుందా? అన్న ప్రశ్నలు కూడా రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

బండి వస్తే బీజేపీకి దూకుడు పెరుగుతుందా?

బండి సంజయ్‌కు మరోసారి రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగిస్తే బీజేపీ కార్యక్రమాల్లో వేగం పెరుగుతుందని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ను ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారనేది అనేది ఆపార్టీ నాయకుల్లో ఆందోళనకు గురిచేస్తుంది. బిఆర్ఎస్ కు రెండుసార్లు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ప్రస్తుతం సైతం రాష్ట్రంలో ఓటర్ల మార్పు కోరుకునే పరిస్థితులు ఉండగా బిజెపి అవకాశాన్ని అందిపుచ్చుకునే ప్రయత్నాలను ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్షుని మార్పు విషయంలో దృష్టి సారించినట్టు తెలుస్తుంది. బండి సంజయ్ నాయకత్వంలో ప్రతిరోజూ బీజేపీ రాజకీయ అంశంగా నిలిచే అవకాశం ఉంటుందని, మీడియా, సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పార్టీపై చర్చ పెరుగుతుందని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు.

జీహెచ్ఎంసీ ఎన్నికలలోపే మార్పు ఉంటుందా?

రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు తెలంగాణ బీజేపీకి కీలకంగా మారనున్న నేపథ్యంలో.. పార్టీ రాష్ట్ర నాయకత్వంలో మార్పు ఉంటుందా? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. ఇప్పటికే అధిష్ఠానం తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఎన్నికలకు ముందే పార్టీకి కొత్త నాయకత్వాన్ని తీసుకురావచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే రామచంద్రరావు బాధ్యతలు చేపట్టి పెద్దగా కాలం కాలేదని, దీంతో ప్రస్తుతం జరుగుతున్న నాయకత్వ మార్పు ప్రచారం కేవలం రాజకీయ ఊహాగానాలకే పరిమితమా? లేక అధిష్ఠానం వద్ద నిజంగానే మార్పుపై చర్చ జరుగుతోందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

కార్యకర్తల్లో మాత్రం బండి పేరే చర్చతెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలంటే దూకుడైన నాయకత్వం అవసరమని భావిస్తున్న బీజేపీ కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానులు మరోసారి ఆయనకే రాష్ట్ర పగ్గాలు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ అధ్యక్ష పదవిపై తుది నిర్ణయం బీజేపీ జాతీయ నాయకత్వానిదే. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంపై అధికారిక స్పష్టత వచ్చే వరకు బండి సంజయ్‌కు పగ్గాలు ఖాయమని చెప్పే పరిస్థితి లేదు. మొత్తానికి.. తెలంగాణలో బీజేపీని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లేందుకు అధిష్ఠానం ఎలాంటి వ్యూహాన్ని అనుసరించబోతోంది? ప్రస్తుత నాయకత్వాన్నే కొనసాగిస్తుందా? లేక బండి సంజయ్‌కు మరోసారి రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగిస్తుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. జీహెచ్ఎంసీతో పాటు వరుస ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తీసుకోబోయే నిర్ణయంపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

పుష్కర ఘాట్ల అభివృద్ధి, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

పుష్కరాల కోసం అవసరమైన భూసేకరణను పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త: మంథని పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం మంథనిలో జిల్లా కలెక్టర్ పర్యటించి గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు, పుష్కరాల కోసం చేపట్టాల్సిన భూసేకరణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు, రైతులతో పుష్కరాల అవసరాలకు సంబంధించిన ఎండోమెంట్, ఇరిగేషన్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మంథనిలో అవసరమైన అభివృద్ధి పనులను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అవసరమైన భూమిని త్వరితగతిన సేకరించి, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటూనే, పుష్కరాల పనులకు అవసరమైన భూమిని సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు...పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి..గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధికి సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి తీరానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల అనుసంధానం, వాహనాల పార్కింగ్, భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు...గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..మంథనిలోని గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎండోమెంట్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, భూసేకరణకు సంబంధించిన అంశాలను వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పుష్కరాల పనులకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి, ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు...మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు కల్పించాలి..మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలను స్థానిక బాలుర పాఠశాల ఆవరణలోకి మార్చిన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేలా అవసరమైన వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అయన వెంట ఆర్డీవో, సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాసిల్దార్ ఆరిఫోద్దిన్, సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీఓ కార్యాలయ అధికారులు, ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు మృతి



రామగిరి ప్రభాతవార్త : మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి సెంటినరీ కాలనీ లోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో బైక్ అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొని సంజయ్ కుమార్ అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన బిజిగిరి సంజయ్ కుమార్ (22) అనే యువకుడు ఆదివారం రాత్రి తన బైక్ అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడం తో తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకొన్న కుటుంబ సభ్యులు సంజయ్ కుమార్ ను చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించరూ అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. సోమవారం మృతుని తండ్రి సదయ్య రామగిరి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై తాడవేణి శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దా పూర్ గ్రామంలో సోమవారం పి ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థుల్లో మానసిక వికాసం,జీవిత లక్ష్యాలపై అవగాహన,మానవతా విలువలు,భవిష్యత్‌లో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. మెంటరింగ్ ఎక్స్‌పర్ట్ (నేషనల్ అండ్ ఇంటర్నేషనల్)గా పాల్గొన్న పారా ఒలింపిక్ విజేత అంజనా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ప్రయత్నిస్తే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు.విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ అంశంపై సైకాలజిస్ట్ డాక్టర్ గాలిపల్లి నాగేశ్వర్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థులు తమ మానసిక సామర్థ్యాలను గుర్తించడంతో పాటు ఆసక్తి, ప్రతిభకు అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకోవాలని సూచించారు.లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు అవసరమైన ప్రణాళిక, ఆత్మవిశ్వాసం, కృషి గురించి వివరించారు.లీడ్ ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్ తాడూరి శ్రీనివాస్ ఆచార్య పర్యవేక్షణలో విద్యార్థులకు జీవిత లక్ష్యాలు, మానసిక అభివృద్ధి, మానవతా విలువలు, చదవడం, రాయడం, పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం, మర్యాదగా మెలగడం, క్రమశిక్షణతో జీవించడం వంటి అంశాలను వివరించారు.మోడల్ స్కూల్ పెద్దాపూర్ ప్రిన్సిపల్ సరిత మాట్లాడుతూ.. లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మంచి మార్పులు వస్తాయని తెలిపారు.విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పులి స్వరూప,ప్రిన్సిపల్ సరిత,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

జాతీయ సంఘాల వైఫల్యంతోనే సింగరేణి కార్మికులకు కష్టాలు

సరియైన పనిముట్లు సైతం ఇప్పించలేని దుస్థితి
ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి చేయలేని వైఫల్యం
లాభాలను ప్రకటించి కార్మికులకు దసరా లోపే చెల్లించాలి
టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి
అడ్రియాల గనిలో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్ భారీ సంఖ్యలో యూనియన్ లో చేరిన కార్మికులు

రామగిరి ప్రభాతవార్త సింగరేణిలో జాతీయ సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి యూనియన్ల వైఫల్యం కారణంగానే కార్మికులు బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, వైద్యం తదితర అన్ని అంశాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ వద్ద టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఫిట్ సెక్రెటరీ వివి గౌడ్, బ్రాంచ్ సెక్రటరీ తిప్పారపు తేజ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించగా ఓవర్ మెన్లు రాజేందర్, అనిల్ రామ్ తోపాటు పెద్ద సంఖ్యలో కార్మికులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మిరియాల రాజిరెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిరియాల రాజిరెడ్డి కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికులకు పని స్థలాలలో సరైన వసతులను సమకూర్చడంలో విఫలమవు తున్నదన్నారు. నాణ్యమైన పనిముట్ల సైతం అందించడం లేదని అవసరా నికి తగ్గ సిబ్బందిని నియమించక పని భారాన్ని పెంచుతున్నదన్నారు. డ్రిల్ బిట్లు ఇవ్వడం లేదని చాలా రోజుల నుండి బూట్లు కూడా ఇవ్వలేకపోతు న్నారని, మ్యాన్ రైడింగ్ సమస్యలు తీర్చలే కపోతున్నారని, నీటి సమస్యలు కూడా ఉన్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి గనిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశ అనంతరం మేనేజర్ పెంచలయ్య గారిని కోరారు.



హామీల అమలులో వైఫల్యం

యూనియన్ ఎన్నికల సందర్భంగా ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు కార్మికులకు అనేక హామీలను ఇచ్చి గెలిచినా అనంతరం తమ పదవీకాలం పూర్తయ్యే వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చగా పూర్తిగా వైఫల్యం చెందాయని రాజిరెడ్డి దుయ్యబట్టారు. గతంలో టీబీజీకేఎస్ హయాంలో డిస్మిస్ కార్మికులకు రెండు సార్లు తిరిగి ఉద్యోగాలు ఇప్పిస్తే ప్రస్తుతం కార్మి కుల ఓట్లతో గద్దెనెక్కిన సంఘాలు కార్మికులకే వెన్నుపోటు పొడిచే విధంగా 150 మాస్టర్ల సర్కిలర్లను తెచ్చి డిస్మిస్ చేయిస్తున్నదని కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. మెడికల్ బోర్డుల్లో తీవ్రని అన్యా యం చేస్తున్నారని కేవలం పదుల మందిని కూడా అన్ఫిట్ చేయలేని దుస్థితి నెలకొన్నది అన్నారు. 250 గజాల ఇంటి స్థలాన్ని 20 లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇస్తామని దాని ఊసే లేకుండా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు.

విచ్చలవిడి అవినీతి

ప్రస్తుత గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల హయాంలో సింగరేణిలో అవినీతి పెచ్చరిల్లిందని అనేక స్కాము లతో సింగరేణిని గుల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైట్ విసిట్ పాలసీ పేరుతో ఓబి టెండర్లలో అక్రమాలు, సోలార్ ప్లాంట్లలో దుబారా మరియు పర్యవేక్షణ లోపాలు, పవర్ ప్లాంట్లను పట్టించుకోలేకపోవడం తోపాటు ఎక్స్ ఫ్లోజీవు కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడి సింగరేణి కి ఆర్థిక భారాన్ని మిగులుస్తున్నారని కార్మికులకు వివరించారు. బ్లాస్టింగ్ కు వినియోగించే పూర్తి మరియు జిలెటిన్ స్టిక్స్ విషయంలో అధిక ధరల వల్ల 200 కోట్లకు పైగా భారం సింగరేణి కంపెనీ పై పడుతుందని ఇది ఆర్థికంగా కార్మికులకు కూడా నష్టమేనన్నారు. ఒకప్పుడు వేలకోట్ల డిపాజిట్లు కలిగిన కంపెనీ ప్రభుత్వం నుండి రావలసిన 60 వేల కోట్ల బకాయిల కారణంగా బ్యాంకుల నుండి రుణాలు తీసుకోవాల్సిన దుస్థితికి వచ్చిందని పేర్కొన్నారు. కార్మికులు వెంటనే మేల్కొనకపోతే భవిష్యత్తు ఉండదని అన్ని విషయాల పట్ల చైతన్యం కలిగి ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

లాభాలను వెంటనే ప్రకటించాలి

గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన వాస్తవ లాభాలను వెంటనే కార్మికులకు వెల్లడించాలని దసరా లోపే వచ్చిన మొత్తం లాభాలలో ఎలాంటి కోతలు లేకుండా కార్మికులకు వాటాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 1800 కోట్లకు పైగా లాభాలు వస్తాయని అంచనా ఉన్నదని దీనిలో ఎలాంటి కోత లేకుండా చూడాలని , కోతలు విధిస్తే అవసరమైతే అన్ని సంఘాలను కలిపి ఆందోళన చేసేందుకు సిద్ధమని కార్మికులకు వెల్లడించారు.

కార్మికుల వెన్నంటి ఉండే సంఘం టీబీజీకేఎస్

ఉద్యమ కాలం నుండి కార్మిక కష్టాలు తెలిసిన సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల పక్షాన కార్మికుల కోసం కలిసి నడిచి నిలిచిన సంఘం అని రాజిరెడ్డి వివరించారు. కెసిఆర్ ద్వారా కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించిన ఘనత టీబీజీకేఎస్ దే అన్నారు. కారుణ్య నియామకాలను పునరుద్ధరించి 16,000 మందికి పైగా ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని 650 మంది ఎస్టీలకు బ్యాక్లాగ్ పోస్టులు ఇప్పించడం జరిగిందన్నారు. కార్మికుని తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యాన్ని అందేలా చేసి ప్రతి కార్మికునికి తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చి ఒక శాతం కరెంటు చార్జీలను రద్దుచేసి ప్రతి క్వార్టర్కు ఫ్రీ కరెంటుతో ఏసీ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని వివరిస్తూ రానున్న రోజుల్లోనూ కార్మికులకు అన్ని విధాల అండదండలుగా గులాబీ సంఘము ఉంటుందని కార్మికుల ఆదరించి అన్ని విషయాల పట్ల చైతన్యంతో మెదలాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జాయింట్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్ , సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, జగ్గానీ యశ్వంత్, కేశవరావు,బ్రాంచ్ సెక్రటరీలు దాసరి మల్లేష్, గండి శ్రీనివాస్ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరగోని సంతోష్ గౌడ్, సిహెచ్ పి ఇన్చార్జ్ బుద్దే ఉదయ్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు పూసాల శేఖర్ ,గొరె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్ డివిజన్ మరియు పిట్ కమిటీ నాయకులు మాదాసి చంద్రయ్య, పెరిక రమేష్, పిట్టల సదయ్య, తరుణ్ ,రాజేష్ ,చిరంజీవి, గడ్డం మహేష్, రామరాజు, శ్రీకాంత్ నాయకులు విజయ్, రాజశేఖర్ రెడ్డి ఉన్నారు



నేరాలు-దారుణాలు



ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ 2026 ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపట్టిన ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ 2026 కార్యక్రమంలో భాగంగా బసంత్ నగర్ పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళి ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద టీబీ ముక్త్, హెచవీ, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందికి పైగా వివిధ రక్త పరీక్షలు, ఛాతి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, యువకులచే రిస్క్ అసెస్మెంట్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి సబ్మిట్ చేయించారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్లు యగ్నేశ్వర్ రావు, రామకృష్ణ, మేనేజర్ కన్నబాబు, పీఆరఓ రాము, జిల్లా ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జి. శంకర్, పీహెచ్సీ ల్యాబ్ టెక్నీషియన్ మధు, ఎక్స్ రే టెక్నీషియన్ రమేష్, సూపర్వైజర్ తులసి, ఏఎనఎం దీప, ఆశా వర్కర్లు పద్మ, లావణ్య, రాజకుమారి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా లంక లక్ష్మీ నర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక



పెద్దపల్లి, ప్రభాతవార్త: పత్తిపాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా లంక లక్ష్మీ నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గ్రామంలో సోమవారం యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా ఎదుల్ల లచ్చయ్య, చిలుక ఎల్లయ్య (పెద్ద), ప్రధాన కార్యదర్శిగా ఏదుల్ల రవికుమార్ (సెంట్రింగ్), కోశాధికారిగా ఎల్మ దాసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే సంయుక్త కార్యదర్శులుగా బత్తిని ఆంజనేయులు, మోదుంపెల్లి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శిగా సుంకే రాజేందర్ ఎన్నిక కాగా, కార్యవర్గ సభ్యులుగా చిలుక రాజు కుమార్, లంక వేణు కుమార్, ఏదుల్ల ప్రసాద్, కాంపెల్లి వేణు కుమార్, కాంపెల్లి గంగయ్య, నాగెల్లి చంద్రయ్య, ఏదుల్లా బాబు, జిల్లెల్ల నరేష్, ఏదుల్ల అంజయ్య, ఎదుల్ల శ్రీనివాస్ ఎన్నుకున్నారు.

గ్రామ అభివృద్ధికై గ్రామసభ

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వి.బి.జి. రామ్‌జీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సోమవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామంలో అవసరమైన వివిధ అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. వి.బి.జి. రామ్‌జీ పథకం కింద పబ్లిక్ సొక్రిటీస్,మ్యాజిక్ సొక్రిటీస్, ఇంకుడు గుంతలు,పంట కాలువల్లో పూడికతీత పనులు, డ్రైనేజీలు, రోడ్లు ,గ్రావెల్ రోడ్లు తదితర పనులను చేపట్టాల్సిన అవసరంపై గ్రామసభలో చర్చించారు.ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టేందుకు గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జేకే యాదవ్, పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,వార్డు సభ్యులు నల్లల లావణ్య,రంగు చంద్రకళ,తీగల అశోక్ గౌడ్,బుర్ర పద్మ,పెసరు లచ్చయ్య ,ఎండి షహీన్ బేగం,కల్లెపల్లి పోచాలు,స్వామి మహేందర్,బైర ఎల్లయ్య, సంకెళ్ల చంద్రమోళి,మామిడిపల్లి కాంతయ్య,గుండు చంద్రమోళి,ఫీల్డ్ అసిస్టెంట్ సందనవేణి మల్లేష్,కొండపల్లి నవీన్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చెట్లను సంరక్షించాలని ప్రజావాణిలో వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :



చెట్లను సంరక్షించాలని కోరుతూ పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యాలయంలో 2వ చదువుతున్న తుమ్మనపెల్లి శ్రీనిక ప్రజావాణి ద్వారా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. రోజు పాఠశాలకు తన తండ్రితో ద్విచక్ర వాహనంపై వెళుతూ చుట్టూ ఉన్న వాతావరణం పరిశీలిస్తూ ఉండేది. ఒకరోజు టీవీలో నిజామాబాద్ నుండి మంచిర్యాల వరకు రోడ్డు విస్తరణ భాగంగా చెట్లు నరికి వేస్తారని తెలిసి, చెట్ల వల్ల ఉపయోగం తన పాఠ్య పుస్తకాలలో చదువుకున్నందున, వాటిని రక్షించడానికి తన వంతు బాధ్యతగా తన తండ్రి తుమ్మనపెల్లి వెంకటేశ్వర్లు తో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆ చెట్లను పునస్థాపించడానికి వినతి చేశారు. రోడ్డు కిరువైపులా దశాబ్దాల వయస్సు గల చెట్లు ఉన్నాయని, వాటిని నరికి వేయడం వల్ల వాటి విలువైన ప్రకృతి సంపద కోల్పోతామని, మళ్లీ కొత్త మొక్కలను నాటిన ఆ వయసు రావడానికి దశాబ్దాల సంవత్సరాలు ఎదురు చూడవలసి వస్తుందన్నారు. అలా కాకుండా వాటిని రక్షించినట్లయితే ఆ వయసుగల చెట్లను వాటి ద్వారా లభించే ఆరోగ్యకరమైన ప్రాణ వాయువు ఎరువులను కాపాడినట్లు అవుతుంది అని, ఒక మనిషి ప్రతిరోజు తీసుకునేటువంటి ఆక్సిజన్ 800 గ్రాములు కాగా ఒక చెట్టు నుండి లభించే ఆక్సిజన్ 100 గ్రాముల వరకు ఉంటుందన్నారు. అలా ప్రతి మనిషికి ప్రతిరోజు 8 10 చెట్ల ద్వారా లభించే ఆక్సిజన్ అవసరము ఉంటుందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వినతిపత్రంలో తెలిపారు. చిరంజీవి శ్రీనిక చేసిన పనికి పాఠశాల అధ్యాపక, ప్రబంధకారిని బృందం పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

గత మూడు రోజుల తర్వాత

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని అర్బన్ కాలనీలో ఒంటరిగా నివసిస్తున్న సుమారు 80 ఏళ్ల వృద్ధురాలు బత్తుల గంగానర్సు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంటి వాకిట్లో మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించడంతో స్థానికంగా కలకలం రేగింది.స్థానికుల వివరాల ప్రకారం.. గంగానర్సు గత కొంతకాలంగా ఒంటరిగా నివసిస్తోంది. మున్సిపల్ సిబ్బంది కాలనీలో మురికి కాల్వలు శుభ్రం చేస్తున్న సమయంలో దుర్గంధం రావడంతో ఇంటి వద్దకు వెళ్లి చుడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది. వెంటనే స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వృద్ధురాలు గత రెండు మూడు రోజుల క్రితం మరణించినట్లు అంచనా వేసినప్పటికీ, మృతికి ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. వృద్ధురాలు గంగానర్సుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, కుమార్తె, కుమారుల్లో ఒకరు మృతి చెందినట్లు, మరో కుమారుడు సాయిరాం హైదరాబాద్లో ఉద్యోగం చేస్తూ భార్యతో కలిసి నివసిస్తున్నట్లు సమాచారం. తల్లి మృతి విషయం తెలుసుకున్న సాయిరాం హైదరాబాద్ నుంచి కోరుట్లకు వచ్చిక, ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

పేలిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని సాయిరాంపూర్ కాలనీలో నిమిషకవి లక్ష్మీనారాయణ కు చెందిన ఛార్జింగ్లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటీ ఒక్కసారిగా పేలిపోయి పూర్తిగా దగ్ధమైంది. ఎలేస్కో కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటీ ఛార్జింగ్ పెట్టిన సుమారు పది నిమిషాలకే ఒక్కసారిగా పేలుడు శబ్దం రావడంతో, దీంతో అప్రమత్తమైన వాహనదారుడు బయటకు వచ్చి చూడగా స్కూటీ మంటల్లో కాలిపోతున్నట్లు గుర్తించారు. వెంటనే స్పందించి నీటితో మంటలను అదుపులోకి తీసుకురావడంతో ప్రమాదం మరింత పెద్దదిగా మారకుండా నివారించారు. ఈ ప్రమాదంలో స్కూటీ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

జాతీయ క్రీడా పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆటిక్యా పాట్యా క్రీడలో జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యారు.ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అల్లె సహస్ర,7వ తరగతి చదువుతున్న అల్లె వేదాంశ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మల్లీశ్వరి తెలిపారు.అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు హైదరాబాద్లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ,గ్రామ సర్పంచ్ నల్ల కవిత-స్వామిరెడ్డి,ఉపాధ్యాయ బృందం,గ్రామస్థులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.రాబోయే జాతీయ పోటీల్లోనూ వీరు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి,జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.


మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నషా ముక్త్ యువ పర్ వికసిత్ భారత్పై అవగాహన ర్యాలీ



కొడిమ్యాల, ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు సోమవారం కళాశాలలో నషా ముక్త్ యువ పర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణం నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. సరదాగా మొదలైన అలవాటు క్రమంగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, తద్వారా విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ డా. పి. తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. భాస్కర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా శంకరయ్య, వసం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్, తుకారాం విద్యాలయాల ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్నారు. టీఆర్ఎస్ఎంఏ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యామందిర్ ఉపాధ్యాయుడు చిలువేరి శంకరయ్య, తుకారాం విద్యాలయ ఉపాధ్యాయురాలు కల్లెడ వసంత అవార్డులు అందుకున్నారు. విద్యా రంగంలో దీర్ఘకాలంగా అందిస్తున్న సేవలను గుర్తించి పురస్కారాలు దక్కాయి. ఈ సందర్భంగా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని అభినందించారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల్లో మన్నెగూడెం విద్యార్థుల ప్రతిభ

భీమారం, ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్ర లేఖనం,ఉపన్యాస పోటీల్లో భీమారం మండలంలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విజేతలకు ఆదివారం సాయంత్రం రాయికల్లోని త్రికూట ఆలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో మెమెంటోలు అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ స్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి కే. రాము మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

డబ్బులు అడిగిన వ్యక్తిపై దాడి చేసి బెదిరింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని సర్పరాజుపల్లి గ్రామానికి చెందిన కొక్కు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుట్ల పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం సౌదీలో పనిచేసిన సమయంలో జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సింహోల మధు తనకు రూ.12 లక్షలు ఇవ్వాల్సి ఉందని, పలుమార్లు డబ్బులు అడిగినప్పటికీ వాయిదా వేస్తూ వచ్చాడని తెలిపాడు. ఈనెల 27న రాత్రి సుమారు 10 గంటల సమయంలో సర్పరాజుపూర్ బస్టాండ్ వద్ద నుండి బైక్పై వెళ్తుండగా గణేష్, దిలీప్, రఘురాం, హరీష్ తదితరులు తనను అడ్డగించి దూషిస్తూ ముఖం, దవడపై కొట్టి, ఇకపై డబ్బులు అడిగితే చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సర్ పేరిట తమకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఓట్ల తొలగింపునకు బీజేపీ కుట్ర

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు.. ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ పెద్దపల్లిలో దిష్టిబొమ్మ దహనం



పెద్దపల్లి, ప్రభాతవార్త: సర్ ప్రోగ్రాం పేరిట తమకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో బీజేపీ ఓట్ల తొలగింపునకు కుట్ర చేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఎన్నికల కమిషన్ తీరుకు నిరసనగా సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలంటూ వారి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, గతంలో పలుమార్లు అడ్డదారుల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఈసారి ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తోందని, లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎప్పుడో ఈ విషయాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ వ్యవహార శైలి వల్ల దేశంలో 13 కోట్ల ఓట్లు గల్లంతు అయ్యే ప్రమాదం ఏర్పడిందని, ఆయన ఇప్పటికైనా విధుల నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ నిబంధనలను విస్మరించి అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతుండటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్షాలు అంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా సర్ ప్రోగ్రాంపై చీఫ్ కమిషనర్ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతిని ప్రభుత్వ విప్ విజయరమణ రావు గుర్తు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న కళాభవన్ ఏర్పాటు



పెద్దపల్లి, ప్రభాతవార్త: కళాకారుల కోసం కళాభవన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉందని తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, అంతర్జాతీయ కళాకారులు సంకే రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు చెందిన జానపద కళాకారులతో అక్టోబర్ 1న దేవనిపల్లెలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవనిపల్లె లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు. తెలంగాణలో జానపద కళారంగాన్ని, కళాకారులను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహించి ఆదుకోవాలని సంకే రాజేష్ కోరారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై సమ్మేళనంలో చర్చించనున్నట్లు తెలిపారు. 2018 జనవరిలో హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభ వేదికగా తార ఆర్ట్స్ అకాడమీని ప్రారంభించి జానపద, శాస్త్రీయ కళాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. అక్టోబర్ 1న జరిగే ఈ ఆత్మీయ సమ్మేళనానికి పత్రికా, మీడియా ప్రతినిధులు సహకరించి కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.



మహిళల సంక్షేమమే లక్ష్యం

అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు

18వ డివిజన్‌లో కార్పొరేటర్ చక్రపాణి ఆధ్వర్యంలో పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ 8వ కాలనీలో అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి ఆదేశాల మేరకు హనుమాన్‌నగర్‌లోని భవాని గార్డెన్‌లో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్దేశించిన అర్హతల మేరకు ఎంపికైన మహిళలకు చీరలు అందజేశారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, పేద కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మారం కుమార్, యువ నాయకుడు అవినాష్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



డ్రగ్స్ రహిత సమాజం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుసమీక్షిత జిల్లా కార్యాలయాల సముదాయంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, సరదాగా మొదలయ్యే చెడు అలవాట్లు చివరికి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా గంజాయి సాగు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, నిల్వ, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అన్ని చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, జిల్లా వైద్య అధికారి వై. పవిత్ర, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులతో ప్రతి జ్ఞకళాశాలలో అవగాహన.. ర్యాలీతో చైతన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై యువతలో అవగాహన పెంచేందుకు బాలుర గోదావరిఖని జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నషా ముక్త యువ వికసిత్ భారత్ అభియాన్‌లో భాగంగా తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్, జాతీయ ఆరోగ్య మిషన్ మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. వాటి దుష్ప్రభావాలను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, పరిసర ప్రాంతాల వారికి వివరించి చైతన్యం కల్పించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యతిరేక నినాదాలతో కళాశాల పరిసరాల్లో ర్యాలీ నిర్వహించారు.

జాతీయ కరాటేలో పోత్కపల్లి బాలికల మెరుపురెండు స్వర్ణాలు.. ఒక వెండి పతకం

ఓదెల,ప్రభాతవార్త: హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఏజీఆర్ గార్డెన్స్ బట్టుపల్లిలో ఈనెల 27న జరిగిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2026లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. అండర్-14 వెపన్ డబుల్ నాంచక్ కటాస్ విభాగంలో కందుల అమూల్య స్వర్ణ పతకం సాధించగా, అండర్-14 కటాస్‌లో ఎర్ర అస్మిత స్వర్ణం, గంగారపు కీర్తి రజత పతకం సాధించి పాఠశాలకు మండలానికి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు ఈ సందర్భంగా విజేతలను మండల విద్యాధికారి వై. రమేష్ అభినందించారు. విద్యార్థినులకు శిక్షణ అందించిన గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందంను ప్రత్యేకంగా ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏభూసి శ్రీనివాస్ విద్యార్థినులను అభినందిస్తూ, క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెరుగుతాయని పేర్కొన్నారు.



రూ.1.29 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా రాంపల్లి డబల్ బెడ్ రూమ్ ల వద్ద రూ.1.29 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సోమవారం స్థానిక కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ కౌన్సిలర్ మొల్కూరి కమల్, డబల్ బెడ్ రూమ్ సంఘం అధ్యక్షుడు సిరిసెట్టి శ్రీనివాస్, కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, క్యాషియర్ నల్ల సతీష్, ఉపాధ్యక్షులు రవి, సాబీర్ పాషా, కమిటీ సభ్యులు కనకయ్య, సతీష్, కొమిరిశెట్టి వెంకన్న, ఇతర సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న మోడీ సర్కార్

అంతర్గాం, ప్రభాత వార్త : స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘాన్ని సైతం తన గెలుపు కోసం పావుగా వాడుకుంటూ కేంద్రం లోని బీజేపీ సర్కార్ దేశం లో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నదని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్,మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. డి. ముస్తఫా అన్నారు. సోమవారం పీసీసీ ఇచ్చిన పిలుపు లో భాగంగా అంతర్గాం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగం కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో, రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేసి ఈ మేరకు మాట్లాడారు. బీజేపీ పార్టీకి అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఓట్లను తొలగించి ఎన్నికల కమిషన్ పరోక్షంగా బీజేపీ గెలుపుకు సహకరిస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమం అంతర్గాం లో సర్పంచ్ లు దారవేణి సాయిరాం, గుంట బాపు, కొలిపాక చంద్రారెడ్డి,ఆవుల గోపాల్ యాదవ్, జూల లింగయ్య, బాలసాని అంజయ్య గౌడ్, గంగాధరి శ్రీనివాస్ గౌడ్, సంఘనవేణి శేఖర్,బోడకుంట సంతోష్,బరుపటి శ్రీనివాస్, గజ్జెల నాగరాజు, లగిశెట్టి రాకేష్, రామగుండం లో కార్పొరేటర్లు ఇసంపల్లి అంజులు, సిరిశెట్టి సతీష్ గౌడ్, దారంగుల కుమార్,సీనియర్ నాయకుడు బందారపు బుగ్గ రాములు గౌడ్,మాజీ కార్పొరేటర్ లు కన్నూరి సతీష్ కుమార్, సలీం బేగ్,తాజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు...



ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం

బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అనవసర విమర్శలు, ఆరోపణలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సరికాదన్నారు.గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను గుర్తించడం ఓటర్ల జాబితా సవరణలో సాధారణ ప్రక్రియేనని తెలిపారు. నోటీసు జారీ చేయడం అంటే ఓటు హక్కు తొలగించినట్లు కాదని, వివరాలను నిర్ధారించుకునేందుకు మాత్రమే నోటీసులు ఇస్తారని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్‌ను బీజేపీ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని నవీన్ అన్నారు. ఓటర్ల జాబితా సవరణను ఎన్నికల అధికారులే నిర్వహిస్తున్నారని, బీజేపీ ఏ ఓటరికి నోటీసు



ఇవ్వదని, పేర్లు తొలగించదని తెలిపారు.అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి నష్టం జరగకూడదని, అదే సమయంలో మరణించినవారు, శాశ్వతంగా తరలిపోయినవారు, నకిలీ నమోదులు జాబితాలో ఉండకూడదని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్ఐఆర్‌పై ప్రజలను తప్పుదోవ పట్టించే విమర్శలను కాంగ్రెస్ మానుకోవాలని ధోనికెల నవీన్ సూచించారు. ఈ సమావేశంలో బిజెపి కౌన్సిలర్ బోడ్ల ఆనంద్, నాయకులు ధర్మపురి వేణుగోపాల్, పాసికంటి శీను, సంకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి లో ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ ఆందోళ

సిఈసి జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ఏఐసీసీ పిలుపు, టీపీసీసీ ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. రైసోద్దీన్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత కలిగి ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ, ఓటర్ల పేర్ల తొలగింపు, ఎస్ఐఆర్ వంటి అంశాల్లో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించినట్లు రైసోద్దీన్ తెలిపారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి



విశ్వాసం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, బర్ల సూరి, కౌన్సిలర్లు బత్తుల నరేష్, గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, అజీమ్, రెబస్ మహేష్, దావనపెల్లి రాజారాం, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ జాకీర్, లవ్ కుమార్, జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్, ఉల్లెందుల రమేష్, దానపల్లి గణేష్, పులిమామిడి ప్రవీణ్ కుమార్, వెంకటేష్, జలాల రాజగోపాల్, బర్ల వంశీ, ఫసి, షేక్ మమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేయాలి

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలో గత కొంతకాలంగా విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మల్లాపూర్ మండల ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉన్నందున సాగునీరు అత్యవసరంగా అవసరమని, పంటలు ఎండిపోకుండా వెంటనే ఎస్ఆర్ఎస్పీ కాలువలకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నష్టపోయిన పంటలకు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా వారి



న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అలాగే మక్క, వడ్ల కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టక్ పట్టీ ఇచ్చి, పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ నాయకులు కళ్లెం మైపాల్ రెడ్డి, కాసర భూమిరెడ్డి, రాజ్ కుమార్ ,డబ్బ రమేష్, నర్సా రెడ్డి, ఆదిరెడ్డి, అనిల్, క్యాతం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాలీ ఓనర్స్ సొసైటీ అధ్యక్షుడిగా కొప్పుల దుర్గ ప్రసాద్

మంథని రూరల్ ప్రభాతవార్త:

స్వయం కృషి ఫ్రెండ్స్ మంథని మండల ట్రాలీ ఓనర్స్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొప్పుల దుర్గ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మేదరవేన మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా మంథని శ్రీధర్, కోశాధికారిగా మూగ మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా ఒల్లాల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కొప్పుల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్రాలీ ఓనర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాలీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి, సొసైటీ అభివృద్ధికి



నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యులందరూ ఐక్యంగా ఉండి సొసైటీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, ట్రాలీ ఓనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి

సర్పంచ్ సుంకరీ మహేందర్

రామగిరి ప్రభాతవార్త

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలంపేతం కావాలని ముస్త్యాల సర్పంచ్ సుంకరీ మహేందర్ అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆలీఫ్ సంస్థ వారి ఆధ్వర్యంలో రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సోమవారం సర్పంచ్ సుంకరీ మహేందర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధితో మరింత ఆర్థికంగా బలపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ మహేందర్ కు శిక్షణ పొందిన



మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజలి, రజిత తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



జగిత్యాల్ జిల్లా ఉపాధ్యక్షుడుగా పందిరి నాగరాజుకు సన్మానం



మల్లాపూర్ ప్రభాతవార్త:

జగిత్యాల్ జిల్లా బీజేపీ యూవ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పందిరి నాగరాజు ను జగిత్యాల్ గంగపుత్ర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పల్లికొండ గంగరాజాం, తోకల శ్రీనివాస్, పల్లికొండ లక్ష్మీనారాయణ, బద్దేల గంగరాజాం తదితరులు పందిరి నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పందిరి నాగరాజు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేస్తూ, యువతను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నిరసన

మెట్టుపల్లి టౌన్, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య, ఓటు హక్కుల పరిరక్షణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ నిరసన కార్యక్రమంలో మెట్టుపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి రాము గౌడ్ పాల్గొన్నారు .ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన నిరసనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాము గౌడ్ పాల్గొని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఎదురవుతున్న సమస్యలు, అభ్యంతరాలపై పార్టీ చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలిపారు. అనంతరం నిరసన ర్యాలీ ఎన్నికల సంఘం కార్యాలయం వైపు కొనసాగింది.ఈ ర్యాలీలో రాము గౌడ్ పాల్గొన్నారు

వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి



మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

వరంగల్‌లో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని కోరుతూ మెట్ పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కోట రమేష్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, తొలి తూటాలకు ఎదురొడ్డి అమరుడైన దొడ్డి కొమురయ్య పేరు అంతర్జాతీయ విమానాశ్రయానికి పెట్టాలని కోరారు. ఆయన త్యాగాలను గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కోట నర్సింలు, గడ్డం మల్లేష్, కోట కుమార్, ముద్దుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేత కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకాన్ని అందించాలి

నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్

8 వేల ఎకరాల భూమికబ్జా వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



సిరిసిల్ల బహిరంగ సభకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నేత కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వస్తే ప్రజలకు సంబరాలు చేసుకోవాలంటే ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేసి సభకు వస్తే ప్రజలు సంతోషంగానే ఉంటారని అన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజా సమస్యలను పరిష్కరించకుంటే ప్రజలు సంతోషంగా సంబరాలు ఎందుకు చేసుకుంటారని ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లాలో 8 వేల ఎకరాల భూమి కబ్జాకు గురి అయిందని వాటి వివరాలను సభలో పేర్లతో, సర్వే నెంబర్లతో సహా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గాఏర్పాటు చేసి ఇంజనీరింగ్ కళాశాల, వైద్య కళాశాల, అగ్రికల్చర్ కాలేజీ వంటి విద్యా సంస్థలను ప్రారంభించడం జరిగిందన్నారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. నర్మలకు పనులను కొంతవరకు పూర్తి చేశామని తెలిపారు . మిగతా పనులను పూర్తి చేయకుండానే కాంట్రాక్టర్ పనులను విడిచిపెట్టి వెళ్ళాడని అన్నారు. రైతులకు పదిహేను వేల రైతు బందు రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, రాఘవరెడ్డి, కుంభాల మల్లారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు



జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జ్ఞానేశ్ కుమార్ ని బర్తరఫ్ చేయాలని మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. ఏఐసి సి పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నాలుగోసారి ప్రధాని కావాలని ఓట్లను తొలగించడం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. 2024లో రామ మందిరం కట్టిన లెక్కలు, ఉండి లెక్కలు, బంగారం లెక్కలు చెప్పడం లేదని అన్నారు. హిందూ దేశం అనే నినాదంతోనే అధికారంలోకి రావడానికి మాట్లాడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజ్, గడ్డం నరసయ్య, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

భూమిరెడ్డి కుటుంబానికి అండగా నిలవాలి

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ఆరేపల్లి గ్రామ ఉపసర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి ఇటీవల మృతిచెందగా, సోమవారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో భూమిరెడ్డి కీలక పాత్ర పోషించారని ఆనంద్ కొనియాడారు. ఉద్యమంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.భూమిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహనరావు, ఉద్యమకారులు బట్టి చంద్రమోళి, సామిరెడ్డి, రవి, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే


సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో రగుడు బై పాస్ రోడ్ వద్ద పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావుతో కలిసి పరిశీలించారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో హెలిప్యాడ్ నిర్మాణ పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్... ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించ నున్నారని తెలిపారు. పోలీస్ అధికారులు హెలిప్యాడ్ నుంచి పబ్లిక్ మీటింగ్ స్థలం వరకు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అధికారులతో సమీఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఈ ఆర్ అండ్ బీ హెలిప్యాడ్, స్థభ స్థలం వద్ద స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య పనులు, తాగు నీటి సరఫరా కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్ పీడీసీఎల్ అధికారులు విద్యుత్ సరఫరా ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఎస్పీలు నాగేంద్రాచారి, నర్సి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ముందుగా వివేకానంద విగ్రహానికి పూల మాలవేసి, అనంతరం బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మండల బాధ్యులు శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిరిసిల్ల,మానకొండూరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు మజీద్,చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, తిరుపతి, పర్శరాము, రమేష్, రత్నాకరాచారీ, అతార్, పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త





సిరిసిల్ల జిల్లా సమస్యలు పరిష్కరించండి: బీఎస్పీ

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడు కొమ్మట అశోక్ డిమాండ్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు కొమ్మట అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మిడ్ మానేరు బాధితులకు అందాల్సిన పెండింగ్ పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. సంక్షోభంలో ఉన్న నేతన్నలను ఆదుకునేందుకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడంతో పాటు, నిలిచిపోయిన అపారెల్, టెక్స్‌టైల్ పార్కుల పనులను పునఃప్రారంభించాలన్నారు. సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరతను తీర్చి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, పాత బస్టాండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, బస్టాండ్‌లో మహిళలకు మూత్రశాలలు నిర్మించాలని స్పష్టం చేశారు. అలాగే ఉప్పర సామాజిక వర్గం డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుందుల వెంకన్న మాట్లాడుతూ.. ప్రాజెక్టులు, ఉద్యమాల్లో నష్టపోయిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి, మిగులు ప్రభుత్వ భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మహేష్, జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్, ఈసీ సభ్యుడు వెంగల ఆంజనేయులు, కోశాధికారి అబ్దుల్ నబీ, నాయకులు గడ్డం మధుసూదన్, బోగా కనకయ్య, దుబ్బల రాము, దమ్ము రవి, ఎడ్ల అరుణ్ కుమార్, కట్కూరి శంకర్, కొమ్మాటి వేణు, నక్క విజయ్, బూర మమత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనారిటీ మండల అధ్యక్షుడుషేక్ బాబు అలీకి సన్మానం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ బాబు అలీ నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నేతలు షేక్ బాబు అలీ ని ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన మైనారిటీ అధ్యక్షుడికి శాలువా కప్పి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు,సర్ కో ఆర్డినేటర్ టోని,నాయకులు మచ్చ శ్రీనివాస్,సామల గణేష్,సుద్దాల కరుణాకర్, రావెల్లి ఆనందం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

మండల సమస్యలకు మోక్షం లభించేనా?

సిరిసిల్లకు సీఎం రాక..

ఇల్లంతకుంట సమస్యలపై ఆశలు

కాలువలు,రోడ్లు,సాగు నీరు,విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరీక్షణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో ఇల్లంతకుంట మండల ప్రజల్లో పలు సమస్యల పరిష్కారంపై ఆశలు చిగురిస్తున్నాయి. మండలానికి ఏమైనా వరాలు కురిపిస్తాడా అనే ఆశలు ప్రజల్లో నెలకొన్నాయి.

జిల్లా పరంగా సిరిసిల్ల జిల్లాలో ఉన్నప్పటికీ..

ఇల్లంతకుంట మండలం మానకొండూరు నియోజకవర్గ పరిధిలో ఉండటంతో కొన్ని సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్లుగా వెంటాడు తున్న సమస్యలుమండలంలోని ఆయా గ్రామాలకు



సంబంధించి రహదారులు, అసంపూర్తిగా ఉన్న కాలువలు, సాగునీరు,విద్యుత్ తదితర సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నాయి. గత ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతున్న సమస్యలకు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు...

సాగునీటిపై రైతుల ఆశలు..

మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించే విషయంలో కూడా సమస్యలు కొనసాగుతున్నాయి.సాగునీటి కోసం రైతులు పలుమార్లు ఆందోళనలు,ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయి.పంటలకు సకాలంలో నీరు అందక రైతులు నష్టపోతున్నారని పేర్కొంటున్నారు.

విద్యుత్ సమస్యలపైనా ఫిర్యాదులు..

వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరా,గ్రామాల్లో నెలకొంటున్న ఇతర విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మెరుగువర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు...

వినతులు అందిస్తారా?..

ముఖ్యమంత్రి నేరుగా సిరిసిల్లకు వస్తున్న నేపథ్యంలో ఇల్లంతకుంట మండల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్తారా? సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందిస్తారా? అనే చర్చ మండలంలో సాగుతోంది.ముఖ్యమంత్రి పర్యటన తోనైనా సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుం దేమోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

చలో సిరిసిల్ల.... హస్తం వర్సెస్ గులాబీ..

సిరిసిల్ల వేదికగా సీఎం రేవంత్

పొలిటికల్ శంఖారావం!రేపు

బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు


సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ అధినేత, సీఎం రేవంత్ రెడ్డి అడుగుపెడుతున్నారు. ఈ నెల 30న (రేపు) నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రత్యర్థిని ఆయన సొంత భూమిలోనే దెబ్బకొట్టే వ్యూహంతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి.

గులాబీ కోటపై 'హస్తం' కన్ను.. భారీగా సీఎం కటౌట్లు!

గత రెండు మూడు రోజులుగా సిరిసిల్ల పురవీధులన్నీ కాంగ్రెస్ ఫ్లెక్సీలు, భారీ కటౌట్లు, త్రివర్ణ పతాకాలతో నిండిపోయాయి. ప్రధాన చౌరస్తాల నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం రేవంత్ రెడ్డి కటౌట్లతో పట్టణమంతా సందడి వాతావరణం నెలకొంది. సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో, రాబోయే సభ ద్వారా నియోజకవర్గంలో రాజకీయాన్ని తమవైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది.

సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని ఖాళీ స్థలాన్ని సభా వేదికగా ఎంపిక చేసి, వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా భారీ వాటర్‌ప్రూఫ్ పంది ళ్లతో శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. సీఎం



పర్యటనను విజయవంతం చేసేందుకు గత నాలుగైదు రోజులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరు లక్ష్మణ్, వాకటి శ్రీహరిలు పర్యటించగా ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు తదితర ముఖ్య నేతలు ఇక్కడే ఉంటూ ఏర్పాట్లను అంగుళం అంగుళం పరిశీలిస్తున్నారు. రికార్డు స్థాయిలో జనాన్ని సమీకరించి తమ బలాన్ని నిరూపించుకునేందుకు మండలాల వారీగా ఇన్చార్జులను నియమించారు. సభా ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడగా, "సిరిసిల్ల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రేవంత్ రెడ్డి రాకతో ఇక్కడి ప్రజలకు, రైతులకు నిజంగానే పంట పండినట్లే" అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా సిరిసిల్ల సమగ్ర అభివృద్ధికి సరికొత్త బాటలు పడతాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

నేతన్నల ఆశలు: 'వర్కర్ టు ఓనర్' సాకారమయ్యేనా? వరాల జల్లు ఉందునా?

సిరిసిల్లను ప్రధానంగా వేధిస్తున్నది చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు. కార్మికులను యజమానులుగా మార్చాలనే గొప్ప సంకల్పంతో అప్పట్లో అపారెల్ పార్కు నిర్మించినా, అందులోని షెడ్లు నేడు ధాన్యం నిల్వ చేసే గోదాములుగా మారిపోవడంపై కార్మికుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది.

పవర్ లూమ్ కార్మికులకు రావాల్సిన బకాయిలు, చేనేత రంగానికి ఊపిరి పోసే సంక్షేమ పథకాలపై సీఎం ప్రకటన చేస్తారా?

వర్కర్ టు ఓనర్ కార్మికులను యజమానులను చేసే ప్రతిపాదనను ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టాలెక్కిస్తుందా అని కార్మిక కుటుంబాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

ఇటు సీఎం పర్యటన ఖరారు కావడంతోనే ప్రత్యర్థి బీఆర్ఎస్ కూడా ఆక్రోశం వ్యక్తం చేస్తోంది. కేటీఆర్ సీఎం రేవంత్‌కి బహిరంగ లేఖ రాస్తూ.. నియోజకవర్గానికి రావడానికి ముందు నేతన్నల బకాయిలపై, రైతు భరోసాపై స్పష్టత ఇవ్వాలని, గతంలో చేసిన ఆరోపణలకు శ్వేతపత్రం విడుదల చేయాలని నవాల్ విసిరారు. రేపు జరగబోయే ఈ భారీ బహిరంగ సభ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి వరాల జల్లు కురిపిస్తారు? ప్రతిపక్షాల విమర్శలకు నేతన్నల గడ్డపై నుంచి ఎలాంటి సమాధానం ఇస్తారు? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది!

వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రభుత్వ దృష్టికి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అన్ని అంశాలు తీసుకెళ్తాం

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్స్ సబ్య సాచి ఘోష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.టెస్కో, చేనేత జౌళి శాఖ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశం, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్స్ సబ్య సాచి ఘోష్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తో కలిసి ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్లలోని చేనేత, జౌళి రంగం ప్రస్తుత పరిస్థితి, పవర్‌లూమ్ రంగం అభివృద్ధి, వస్త్ర ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వివిధ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమల అభివృద్ధి, కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పన, ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, స్థానికంగా వస్త్ర పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చ జరిగింది.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు రూ. 300 కోట్లకు పైగా బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. జిల్లాలోని 132 మ్యాక్స్ సంఘాలకు గత ఏడాది 6.86 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరలు ఆర్డర్ ఇవ్వగా, ఈ ఏడాది 6.33 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ లు ఇచ్చామని తెలిపారు. స్కూల్ యూనిఫాం గత ఏడాది 1.03 కోట్ల మీటర్ల ఆర్డర్ ఇచ్చామని, ఈ ఏడాది దాదాపు 37 లక్షల మీటర్ల ఆర్డర్ ఇచ్చామని తెలిపారు.పరిశ్రమ బాధ్యులు కార్మికులు ఉపాధి భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేశామని, క్రెడిట్ పై వస్త్ర పరిశ్రమకు అందిస్తున్నామని తెలిపారు. కామన్ ఫెసిలిటీ సెంటర్, తదితర వసతులపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వెల్లడించారు.కార్మికులకు ఉపాధి....సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిరిసిల్లలో ఇందిరా మహిళా శక్తి చీరలతో వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్స్ సబ్య సాచి ఘోష్ తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, టెక్స్టైల్ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. ఇప్పటికే పలు సమస్యలు పరిష్కరించామని తెలిపారు. సమావేశంలో వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యల కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు, జాయింట్ డైరెక్టర్ ఇందుమతి, ఏడీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

మహాలక్ష్మి నగర్‌లో విష జ్వరాల కలకలం

రంగంలోకి వైద్య శాఖ

నిల్వ నీటితోనే డెంగ్యూ, మలేరియా ముప్పు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. అర్చన



జగిత్యాల టౌన్, ప్రభాత వార్త.. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మహాలక్ష్మి నగర్ లో విష జ్వరాల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వరుసగా జ్వర కేసులు నమోదవుతున్న నేపథ్యంలో సోమవారం ప్రత్యేక వైద్య బృందంతో ఇంటింటి సర్వే నిర్వహించారు.జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. అర్చన, మోతె వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, డాక్టర్. ప్రవంతి ఆధ్వర్యంలో మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారాయణ, ఆవారి శ్రీధర్, నర్సింగ్ ఆఫీసర్ సుజన్ కుమార్, ఏఎన్ఎం శిరీష, ఆశా కార్యకర్తలు మంజుల, లావణ్యలు ఇంటింటికి తిరిగారు. ప్రతి ఇంట్లో జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి, వారికి మందులు అందజేశారు. ఇంటి పరిసరాలు, డాబాలపై, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. దోమల లార్వా ఉన్న నీటి నిల్వలను గుర్తించి తొలగించారు.ఈ సందర్భంగా డా. అర్చన మాట్లాడుతూ.. వర్షాకాలం ముగిసి చలికాలం మొదలయ్యే సమయంలో వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, వైరల్ జ్వరాలు వేగంగా వ్యాపిస్తాయన్నారు. ఇంట్లో నిల్వ ఉన్న మంచినీటిలోనే డెంగ్యూ దోమలు గుడ్లు పెడతాయని, ఒక్క దోమ వందలాది మందికి వ్యాధిని వ్యాపింపజేస్తుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి ఫ్రిజ్ వెనుక, కూలర్లు, నీటి ట్యాంకులు, కుండీల్లో నీటిని శుభ్రం చేయాలన్నారు. పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు కుట్టకుండా పూర్తి చేతులు కలిగిన దుస్తులు ధరించాలని, నిద్రించే సమయంలో దోమతెరలు వాడాలని సూచించారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయవద్దని, సొంత మందులు వాడకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల జ్వరాలకు ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రజలందరూ సహకరిస్తేనే విష జ్వరాలను పూర్తిగా నియంత్రించగలమని అర్చన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఆశ చూపి రూ.50 వేలు స్వాహా ?

ఎస్పీని ఆశ్రయించిన మహిళా..



జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.50 వేలు తీసుకుని నాలుగేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ ఓ మహిళ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు సోమవారం గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేసింది.గొల్లపెల్లి మండలం చిల్వా కోడూర్ గ్రామానికి చెందిన ఆలియా ఫాతిమా అనే మహిళ మాట్లాడతు. తనకు ఉర్దూ మీడియంలో పీజీ, బీఈడీ విద్యార్హతలు ఉన్నాయని, ఉద్యోగ నియామకాలు లేక చాలాకాలంగా ఉపాధి లేకుండా ఉన్నానని అన్నదిఈ క్రమంలో తన భర్త స్నేహితుడి ద్వారా జగిత్యాల జిల్లా మైనారిటీ వెల్ఫేర్ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మహమూద్ అలీ, తండ్రి జాఫర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడని .తన విద్యార్హతలను పరిశీలించిన అనంతరం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పాడని పేర్కొంది. ఉద్యోగం కోసం మొత్తం రూ.లక్ష ఖర్చవుతుందని, ముందుగా రూ.50 వేలు చెల్లించాలని, ఉద్యోగం వచ్చిన తర్వాత మిగిలిన రూ.50 వేలు ఇవ్వాలని చెప్పడంతో అతడిని నమ్మి, తాను తన భర్త కలిసి రూ.50 వేలు చెల్లించినట్లు పేర్కొన్నది అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ నాలుగేళ్లు గడిచినా ఉద్యోగం ఇప్పించలేదని, ప్రతిసారీ ఏవేవో కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపించింది. ప్రస్తుతం తమకు డబ్బులు అవసరమై నగదు తిరిగి ఇవ్వాలని కోరుతున్నా ఇవ్వడం లేదని పేర్కొంది. తనపై ఎవరికైనా ఫిర్యాదు చేసినా, ఈ విషయం ఎక్కడైనా చెప్పినా డబ్బులు తిరిగి ఇవ్వనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో ఆరోపించింది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని నాలుగేళ్లుగా మోసం చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు రావాల్సిన రూ.50 వేలు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపింది.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు..

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

: ఏఓ పి.జ్యోతి



కొడిమ్యాల, ప్రభాతవార్త: మండలంలోని వివిధ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువులు, పురుగుమందుల నిల్వలు, సంబంధిత రిజిస్టర్లు, విక్రయ బిల్లులను పరిశీలించారు. ఎరువుల స్టాక్ వివరాలు రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేస్తున్నారా..స్టాక్‌కు అనుగుణంగా విక్రయాలు జరుగు తున్నాయా.. అనే అంశాలను అధికారులు పరిశీలించారు. అలాగే పురుగుమందుల స్టాక్ వివరాలు, రిజిస్టర్లు, బిల్లులను తనిఖీ చేశారు. అనుమతి లేని కంపెనీల నుంచి ఎరువులు, పురుగుమందుల నిల్వలు తెప్పించడం, లైసెన్స్‌లో నమోదు కాని కంపెనీల ఉత్పత్తులను విక్రయించడం, నిర్ణయించిన ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యాపారులపై ఫెర్టిలైజర్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పి.జ్యోతి హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు నిబంధనల ప్రకారం అందేలా వ్యాపారులు సహకరించాలని ఆమె సూచించారు. రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చినా, నిబంధనల ఉల్లంఘన గుర్తించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సిరిసిల్ల శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: సీనియర్ జర్నలిస్ట్, రోటరీ క్లబ్ అంతర్జాతీయ సంస్థ జగిత్యాల లో రెండుసార్లు ప్రెసిడెంట్‌గా, అసిస్టెంట్ గవర్నర్‌గా, ప్రాజెక్ట్ చైర్మన్ గా సేవలందించిన సిరిసిల్ల శ్రీనివాస్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఈ మేరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కు ఈ నెల 24న ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసింది. ఇందులో 15 మంది సభ్యులకు 15 మంది మాత్రమే నామినేషన్లు రావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ ఎన్నికల అధికారి సి హెచ్ మనోజ్ కుమార్ జగిత్యాల శాఖకు 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన నేపథ్యంలో, ఈ 15 మంది సభ్యులనుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ చైర్మన్ గా డా.ఏ. శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ గా శ్రీమతి భీమానాతిని ఉమాదేవి, కోశాధికారిగా పి.నరేందర్ గౌడ్ లు మాత్రమే ఒక్కొక్క నామినేషన్ వేయడంతో, కమిటీ ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు.



జగిత్యాల వార్త



నర్సింగాపూర్ సర్వే నం. 481లో అక్రమ లేఔట్..

అనుమతుల్లేకుండా ప్లాట్ల విక్రయం!

నాలా, లేఔట్ పర్మిషన్లు లేకుండానే వ్యాపారం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిహెచ్. అన్వేష్ ఫిర్యాదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 481లో గల వ్యవసాయ భూమిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. సదరు సర్వే నంబరులోని సుమారు 23 గుంటల వ్యవసాయ భూమిలో దాదాపు 10 గుంటల భూమిని ఖినాలాఖి అనుమతులు కానీ,సంబంధిత లేఔట్ అనుమతులు కానీ పొంద కుండానే వ్యాపారులు ప్లాట్లుగా విభజించి విక్రయాలు సాగిస్తున్నారు. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా సాగుతున్న ఈ అక్రమ విక్రయాల వల్ల భవిష్యత్తులో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్య ప్రజలు తీవ్రంగా మోసపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ లేఔట్ వ్యవహారంపై బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిహెచ్.అన్వేష్ సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.అధికారులు తక్షణమే స్పందించి సదరు సర్వే నంబర్ 481లోని భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రెవెన్యూ రికార్డులతో పాటు నాలా,లేఔట్ అనుమతులను సమగ్రంగా తనిఖీ చేయాలని విజ్ఞప్తి చేశారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు,అనుమతులు లేని ప్లాట్ల విక్రయాలను, రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేయాలని కోరారు.

బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడాల కవిత



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడాల కవితను నియమించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్న కవితకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మామిడాల కవిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీజేపీ మహిళా మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేసే దిశగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని కవిత పేర్కొన్నారు.

అప్పుల బాధతో ఉద్యోగి ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతే గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.తీవ్ర మానసిక ఆందోళనతో ఇంద్రాల రాజేష్ అనే వ్యక్తి స్వగృహంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ నెలకు సుమారు 15,000 వేతనం పొందుతున్నాడు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం,ఐదేళ్ల క్రితం జరిగిన ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్,వైద్య చికిత్స కోసం సుమారు 10 లక్షల వరకు అప్పులు చేశాడు.నెలకు వచ్చే పరిమిత ఆదాయంతో అంతటి భారీ అప్పును తీర్చలేనేమోనన్న భయాందోళనతో గత కొంతకాలంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు.ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున సమయంలో ఇంట్లోనే ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు.మృతుని భార్య మోనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

సీఈసీ జ్ఞానేష్ కుమార్, మోదీ, అమిత్ షాల దిష్టిబొమ్మల దహనం

కరీంనగర్, ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపును నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లో నల్ల రిబ్బన్లు ధరించి భారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం నేతృత్వంలో ఇందిరా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులు వెలిచాల రాజేందర్ రావు మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. సీబీఐ, ఈడీ తరహాలోనే సీఈసీ జ్ఞానేష్ కుమార్ బీజేపీ అనుబంధ సంస్థగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలను తోటి కమిషనర్లు 14 సార్లు వ్యతిరేకించినా వినకుండా, అక్రమంగా కోట్ల ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోనూ ఒక చిన్న రేకుల షెడ్డులో 70 ఓట్లు నమోదు చేసి దశాబ్దకాలంగా అక్రమంగా గెలుస్తున్నారని విమర్శించారు.సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని, నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేసేవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్, పురుమల్ల శ్రీనివాస్, వైద్యుల అంజన్ కుమార్, ఒడితేల ప్రణవ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలతో భూ కబ్జా యత్నం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రధాన నిందితుల కోసం పోలీసుల గాలింపు భూ కబ్జాలకు పడితే ఉపేక్షి ంచేది లేదు సీఐ బిల్లా కోటేశ్వర్

కొత్తపల్లి సెప్టెంబర్28 (ప్రభాతవార్త

)కరీంనగర్ రేకుర్తి రెవెన్యూ శివారు సర్వే నెం.49లోని 599 చదరపు గజాల ఖాళీ స్థలాన్ని తప్పుడు దస్తావేజుల ద్వారా కాజేయడానికి ప్రయత్నించిన కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫిర్యాదుదారు అనీస్ అహ్మద్ ఖాజీ తెలిపిన వివరాల ప్రకారం.. సర్వే నెం.49లో ప్లాట్ నెం.25, 44లకు సంబంధించిన మొత్తం 599 చదరపు గజాల స్థలాన్ని 1983, 1984 సంవత్సరాల్లో కొనుగోలు చేసి, అనంతరం తన భార్య పేరిట ఉన్న ఆస్తిని గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా తన పేరిట మార్చుకున్నట్లు తెలిపారు. ఈ స్థలాన్ని కాజేయాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి, తన భూమి హద్దులను చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు బ్యాంకు రుణం పొందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై కొత్తపల్లి పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. కేసులో ఏ1 గోనె సంతోష్ రెడ్డి, ఏ2 సయ్యద్ సయిదుద్దీన్లను పోలీసులు అరెస్ట్ చేశారు .కేసుతో సంబంధం ఉన్న మరికొందరు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.భూమికి సంబంధించిన పత్రాలు, రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణానికి సంబంధించిన అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. భూ కబ్జాలు, తప్పుడు దస్తావేజుల సృష్టి వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల సంఘాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:99 జీవోను వెంటనే రద్దు చెయ్యాలి ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంలో మాలలకు ఇచ్చిన రోస్టర్ పాయింట్ 22 పాయింట్ నుండి 20 లోపు రెండు రోస్టర్ పాయింట్ ఇవ్వాలి. ఐదు శాతం ఉన్న రిజర్వేషన్ ఏడు శాతానికి పెంచాలని లేనియెడల మాల మాల ఉపకులాలను ఈ డబ్ల్యూ ఎస్ లో కలపాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీ వర్గీకరణ అమలు,రోస్టర్ పాయింట్ విధానం కారణంగా మాల జాతికి ఉద్యోగాల్లో,అడ్మిషన్లలో తీవ్ర నష్టం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాల సంఘాలు ఆరోపించాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు గైడ్లైన్స్ కు వ్యతిరేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల సామాజిక వర్గంపై విషం చిమ్మినాడు. ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా రోస్టర్ పాయింట్ విధానాన్ని తీసుకొచ్చి మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడు.. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారము ఎస్సీల్లో ఉన్న 59 కులాల స్థితిగతులను ఆర్థిక విధానాలను రాజకీయ పరిణామాలు ఉద్యోగాలలో ప్రమోషన్లలో ఉన్నత చదువులలో వారి వారి స్థితిగతుల మీద సర్వే చేసి సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారము ఎంపిరికల్ డాటా తీసి 59 కులాలలో ఉన్న ఎస్సీలను ఏ కులము ఆర్థికంగా అభివృద్ధి చెందింది ఏ కులము ఆర్థికంగా అభివృద్ధి చెందలేదు, కొన్ని కులాలు అసలు ఎలాంటి అభివృద్ధి చెందని కులాలు కూడా ఉన్నాయి . మీరు వేసిన వన్ మెన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారము తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉద్యోగాలు 96,000 ఉన్నాయని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది..96,000 ఉద్యోగాలలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన 46వేల ఉద్యోగస్తులు ఉన్నారు..మాల సామాజిక వర్గానికి చెందిన 36వేల ఉద్యోగాలు ఉన్నారు.మిగతా ఉపకులాలు పదివేల మంది ఉన్నారు 30 సంవత్సరాల నుండి మాల సామాజిక వర్గము దొబ్బి తిన్నది దొబ్బి తిన్నది అని మాదిగలు, అన్ని రాజకీయ పార్టీలు మాలలపై విషము కక్కుతున్నారు కాదా మాలలు దొబ్బితున్నది నిజమే అయితే మరి మాదిగ సామాజివర్గానికి 46వేల ఉద్యోగాలు ఎలా ఉంటాయి.ఇది ప్రభుత్వాలు గానీ ప్రతిపక్ష పార్టీలు గానీ అన్ని రాజకీయ పార్టీలు గానీ మీరు ఏం ఆలోచిస్తున్నారు.ప్రతిపక్ష పార్టీలు అంటే అధికార పార్టీ ఏదయినా అన్యాయం చేస్తే ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించాలి కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు చచ్చిపోయినాయి..2011 12 జనాభా లెక్కల ప్రకారం ఇక్కడ వర్గీకరణ అమలు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఒక సవాల్ విసురుతున్నాము 2011 2012 తెలంగాణ రాష్ట్రము ఆంధ్ర ప్రదేశ్ లో విలీనమై ఉన్నది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినది మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సోయ లేదా ఈ తెలంగాణ రాష్ట్రంలో మాల సామాజిక వర్గాన్ని అన్ని రంగాలలో అన్యాయం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి కి సవాల్ విసురుతున్నాం 30 తొమ్మిదో నెల 2026 బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ నూతన భవనాన్ని ప్రారంభం చేయడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వేలాది మంది మాలలు ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో జై తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల కనకరాజు జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ బోలుమల్ల సదానందం రాష్ట్ర నాయకుడు దామెర సత్యం, గూడ కనకయ్య,జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మద్దెల రాజేందర్, మర్రి రవికుమార్ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంటల రేణుక, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు రాష్ట్ర అధ్యక్షురాలు తీట్ల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

పోరండ్ల సొసైటీ సభ్యుని మృతికి రూ.5,000 ఆర్థిక సహాయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త

: తిమ్మాపూర్ మండలం లోని పోరండ్ల సొసైటీ పరిధిలోని 8వ డివిజన్ కు చెందిన సంఘం సభ్యుడు కంది జలపతి రెడ్డి మృతి చెందడంతో, ఆయన దహన సంస్కారాల నిమిత్తం సొసైటీ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని.. మృతుని కుటుంబ సభ్యులకు సొసైటీ చైర్మన్ గోపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సొసైటీ సభ్యుల కుటుంబాలకు కష్టసమయంలో అండగా నిలవడం సొసైటీ బాధ్యత అని తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీవో శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, రత్నాకర్ గౌడ్, మహేష్ యాదవ్, సంతోష్ యాదవ్, సొసైటీ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



భగత్ సింగ్ కు ఘన నివాళి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ఊరికొయ్యను ముద్దాడుతూ కూడా దేశభక్తి రగిలించిన గొప్ప యోధుడు షహీద్ భగత్ సింగ్ అని శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులు అన్నారు. సోమవారం యూనివర్సిటీ ప్రాంగణంలో షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమ చరిత్రలో చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణం అర్పించిన అమరవీరుడు భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ ఆయశయాలను పుణికిపుచ్చుకొని విద్యార్థులు దేశ అభ్యున్నతి కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా నివాళులర్పించారు. దేశభక్తిని రగిలించిన అక్షర యోధుడు జాషువా అని కొనియాడారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో హోరెత్తించారు.

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థికి రాష్ట్రస్థాయి చెస్ పోటీలో ద్వితీయ స్థానం

కొత్తపల్లి సెప్టెంబర్28 (ప్రభాతవార్త)



కొత్తపల్లిలోని ఆల్ ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో రాణించి ద్వితీయ స్థానంలో నిలిచి రన్నర్ ట్రోఫీ ని కైవసం చేసుకొన్నాడు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆల్ఫోర్స్ విద్యానంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చెస్ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని చెస్ ఆడడం ద్వారా విద్యార్థులకు సృజనాత్మకత తో పాటు చక్కటి ఆలోచన విధానం పెరుగుతుందని తద్వారా ఇతరుల కంటే పై చేయి సాధించవచ్చని అని క్రీడలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానంగా వారికి ఎదురైనటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా ఇతరులతో సత్సంబంధాలు పెంపొందించడానికి ప్రధానంగా సోదరభావాన్ని వ్యాప్తి చేయడానికి క్రీడలు చాలా ఉపయోగపడతాయని చెప్పారు తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ ఈనెల 18 నుండి 20 వరకు హైదరాబాదులో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.శివాస్, 8వ తరగతి, అండర్ 15 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానంతో పాటు రజత పతకాన్ని గెల్చుకున్నాడని హర్షం వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులోనూ ఇదే విజయం పరంపరకు కొనసాగించాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునికి ఘన సన్మానం

కొత్తపల్లి సెప్టెంబర్ 28(ప్రభాతవార్త)

కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మెరుగు శివాజీని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. చింతకుంట లోని ఎస్సారెస్పీ కాలువ వద్ద గల జమ్మి గద్దె పూజ కార్యక్రమానికి శివాజీని ఆహ్వానించి పూజ కార్యక్రమం అనంతరం స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ సారధ్యంలో అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద మనుషులు శాలువాలు పూల బొకేలతో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా శివాజీ ఎన్నిక కావడం పట్ల హర్షం ప్రకటిస్తూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు

అబాధిలో రైతులకు శిక్షణ

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట రైతు వేదికలో సహకార సంఘం సభ్యులు, రైతులకు విత్తనోత్పత్తిపై శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పి మధుకర్ రావు మాట్లాడుతూ వరి పంట విత్తనోత్పత్తిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విత్తన ఎంపిక, బేరుకులు తీయడం వంటి వంటి సమగ్ర అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం జె విజయ్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, వరి పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు క్లుప్తంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ వితనోత్పత్తి వల్ల లాభాలు, ఎరువుల వాడకం, ఫార్మర్ రిజిస్ట్రీ వంటి అంశాలపై రైతులకు



క్లుప్తంగా వివరించగా, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట, సెక్రెటరీ రవీందర్, డైరెక్టర్ వొజ్జ రాజశేఖరరావు, సహకార సంఘ సభ్యులు, 50 మంది రైతులు పలువురు పాల్గొన్నారు.

కూచిపూడి కళాకారిణి పల్లవి రెడ్డికి 'టాలెంట్ ఐకాన్ అవార్డు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కూచిపూడి కళాకారిణి గుజ్జ పల్లవి రెడ్డి (భర్త నవీన్ రెడ్డి) ప్రతిష్టాత్మక "బెస్ట్ క్లాసికల్ డాన్సర్ – టాలెంట్ ఐకాన్ అవార్డు"కు ఎంపికయ్యారు. గత పదేళ్లుగా నృత్యరంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న ఆమె.. ఇప్పటికే రెండు గిన్నిస్ రికార్డులు, నంది అవార్డు, నాట్య మయూరి పురస్కారాలతో పాటు జాతీయ స్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించారు. బిటెక్ తో పాటు నృత్యంలోనూ అకడమిక్ కోర్సు పూర్తి చేసిన పల్లవి రెడ్డి.. 'హయగ్రీవ నాట్య అకాడమీ'ని స్థాపించి 30 మంది అనాథ పిల్లలకు ఉచితంగా కూచిపూడి శిక్షణ అందిస్తూ తన సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ఆమె కళాసేవను గుర్తిస్తూ ఈ పురస్కారం వరించడం పట్ల పల్లవి రెడ్డి తల్లిదండ్రులు,



గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

మాజీ కౌన్సిలర్ కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

ఇటీవల మాజీ కౌన్సిలర్ మారేపల్లి సుశీల తల్లి ఇల్లందుల లక్ష్మి మృతి చెందడంతో సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా సుశీల తల్లి మృతికి కారణం తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, బిఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అంజదుల్లా ఖాన్, కల్లేపల్లి రమాదేవి, ఎండి. ఇమ్రాన్, కల్లేపల్లి రోషేందర్, పూర్ణ చందర్, గఫార్, రమేష్, రేణుక, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వివాహేతర సంబంధం యువకుడి దారుణ హత్య

ఎస్సారెస్పీ కాలువ వద్ద కత్తితో దాడి

పక్కా పథకంతో హుజురాబాద్‌కు రప్పించి ఘాతుకం

పోలీసుల అదుపులో నిందితుడు...?

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:వివాహేతర సంబంధం ఒక యువకుడి ప్రాణం తీసింది. పక్కా పథకం ప్రకారం స్నేహితుడిని రప్పించి, మద్యం తాగించి అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపిన ఘటన హుజురాబాద్ పట్టణ శివారులో ఆదివారం రాత్రి కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పులపల్లికి చెందిన వడిగె రాకేశ్ (32), అదే గ్రామానికి చెందిన అంబరగొండ ప్రశాంత్‌లు సమీప బంధువులతో పాటు మంచి స్నేహితులు. అయితే, ప్రశాంత్ భార్యతో రాకేశ్‌కు కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది.దీనిపై అనుమానం వచ్చిన ప్రశాంత్ పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించాడు. కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదులు చేసుకున్నారు. అప్పటి నుంచి స్నేహితులైన ఆ ఇద్దరి మధ్య బద్ధ శత్రుత్వం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆగస్టు 15న భీమారంలోని ఓ ఓయో రూమ్‌లో రాకేశ్, ప్రశాంత్ భార్య రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఈ ఘటన తర్వాత ప్రాణభయంతో రాకేశ్ స్వగ్రామం విడిచిపెట్టి హన్మకొండలో తలదాచుకుంటున్నాడు. పథకం ప్రకారమే మట్టుబెట్టాడు...రాకేశ్‌పై కక్ష పెంచుకున్న ప్రశాంత్ అతన్ని ఎలాగైనా అంతమొందించాలని పక్కా స్కెచ్




వేశాడు. ఆదివారం రాత్రి వ్యూహాత్మకంగా రాకేశ్‌ను హుజురాబాద్ పట్టణానికి రప్పించాడు. స్థానికంగా ఉన్న ఓ డాబాలో ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. మత్తులోకి జారుకున్న తర్వాత పెద్దపాపయ్యపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ వద్దకు తీసుకెళ్లి కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపాడు. అనంతరం మృతదేహాన్ని కెనాల్‌లో పడేసి పరారయ్యాడు. ఒక్కడే చేశాడా...?సోమవారం ఈ విషయం వెలుగులోకి రావడంతో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అయితే హత్య అనంతరం నిందితుడు ప్రశాంత్ నేరుగా వెళ్లి పోలీసులకు లొంగిపోయినట్లు స్థానికంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. కానీ పోలీసులు ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. కేవలం వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు.. ఈ దారుణానికి ప్రశాంత్ ఒక్కడే పాల్పడ్డాడా...? లేక అతనికి ఇంకా ఎవరైనా సహకరించారా...? అన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే హంతకులను పట్టుకుని ఆధారాలతో సహా కోర్టులో ప్రవేశపెడతామని సిఐ కరుణాకర్ వెల్లడించారు.

పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి బాధితులకు అందజేసిన సీఐ..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

పోగొట్టుకున్న ఫోన్లను జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ రికవరీ చేసి తిరిగి బాధితులకు అందజేశారు.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న ఐదుగురు కొమ్ము ప్రేమ్ కుమార్,ఎండి రియాజుద్దీన్, గాదె రాములు,ఎండి సాదిక్, యాద వెంకటాచలం అనే బాధితులకు తిరిగి అప్పగించారు.జమ్మికుంట పట్టణ పరిధిలో గత కొంత కాలంగా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందిన



మేరకు, పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ ఆపరేటర్ కానిస్టేబుల్ సౌమ్య వాటిని ట్రేస్ చేసి రికవరీ చేశారు. పోయిన ఐదు మొబైల్ ఫోన్లను వాటి యజమానులకు అందజేశారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

హుజూరాబాద్ వార్త



50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు పెన్షన్ ఇవ్వాలి

కమలాపూర్: ప్రభాత వార్త.

50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని, గొర్రెల బీమా పరిహారాన్ని రూ.3000 నుంచి రూ.20000కు పెంచాలని జిఎంపిఎస్ డిమాండ్ చేసింది.సోమవారం జిఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో, ప్రజావాణి లో,ఎంపీడీఓ గుండె బాబుకు వినతిపత్రం అందజేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య షెఫర్డ్ మాట్లాడుతూ.. రోజుకు 2030 కి.మీ నడవడం వల్ల కాపరుల మోకాళ్లుఅరిగిపోతున్నాయని, వైద్యం చేయించుకునే స్తోమత లేదని అన్నారు. గీత, చేనేత కార్మికుల తరహాలో పెన్షన్ ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం ప్రకటించిన పశుబీమాలో రూ.88 ప్రీమియంకు రూ.3000 ఇవ్వడం చాలా తక్కువని, దాన్ని రూ.20000కు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ కుమారస్వామి, రాజ్ కోటి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

బిర్యాని హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో అదే మండల కేంద్రానికి చెందిన సమిల్ల చిట్టీ,వార్డు సభ్యుడు సమిల్ల వేణు లు నూతనంగా బిర్యాని హోటల్ ను సోమవారం ప్రారంభానికి ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై స్థానిక సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్,ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, వార్డు సభ్యుల తో పాటు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల కుమారస్వామి,వివిధ గ్రామాల నేతలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ....నియోజక వర్గ ఇంచార్జి పరామర్శ.



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము ఘనముక్కుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జున్నుతుల మల్లారెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా సమాచారమందుకొన్న హుజురాబాద్ నియోజక కాంగ్రెస్ వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సోమవారం ఘనముక్కుల గ్రామానికి చేరుకొని ,మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు .మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చాడు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు హుస్సేన్,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి చిన్నాల ఐలయ్య పంజాల సతీష్,మధుకర్,గ్రామ అధ్యక్షుడు మిరియాల సమ్మిరెడ్డి,ఉపేందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రషీద్ తో పాటు తదితరులు ఉన్నారు

మాదకద్రవ్యాల బారిన పడకుండా తోటివారికి కూడా అవగాహన కల్పించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: మాదకద్రవ్యాల బారిన పడకుండా తోటివారికి కూడా అవగాహన కల్పించాలని జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ఏ. మధుసూదన్ తెలిపారు. సోమవారం పెద్దపల్లిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్)1లో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ఏ. మధుసూదన్, ఎన్ డీ సీ జిల్లా కోఆర్డినేటర్ టీ. రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్ ఐ. భాగ్యలక్ష్మి విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంతో పాటు విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తూ క్వారీ కార్యకలాపాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తూ క్వారీ కార్యకలాపాలు సాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి సునీల్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు అందజేశారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 179లో జరుగుతున్న అక్రమ క్వారీ తవ్వకాలు, బ్లాస్టింగ్‌లపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గత 10 నుంచి 15 ఏళ్లగా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, కొందరు క్వారీ, క్రషర్ యజమానులు బిల్డింగ్ స్టోన్, ఇతర మెటీరియల్స్‌ను సరఫరా చేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోట్ల రూపాయల రాయల్టీని ఎగవేస్తూ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని సునీల్ గౌడ్ ఆరోపించారు. అనుమతులు లేని కట్టడాల్లో జిలెటిన్ స్టిక్స్, ఇతర పేలుడు పదార్థాలను నిల్వ చేసి జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ బ్లాస్టింగ్‌ల వల్ల సమీప పంట పొలాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్వారీలపై పూర్తి స్థాయి విచారణ జరిపి రాయల్టీ వసూలు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి ఫిర్యాదుపై స్పందించిన అధికారులు మైనింగ్ శాఖ ద్వారా వారంలోగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సునీల్ గౌడ్ పేర్కొన్నారు. అధికారులు స్పందించకపోతే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఆశ్రయిస్తామని, రైతులను సమాయత్తం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రూ.7 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం?

ప్రజావాణిలో ఫిర్యాదు.. సమగ్ర విచారణకు డిమాండ్..



ఎన్టీపీసీ,ప్రభాతవార్త: రామగుండం: కొందరు ప్రైవేట్ వ్యక్తులు తమ సొంత సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్లు చేయిస్తూ, ప్రభుత్వ భూమిని సైతం తమ భూమిగా చూపిస్తూ సుమారు రూ.7 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి కి సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీ లించి, భూముల హద్దులను నిర్ధారించి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఫిర్యాదుదారులు అధికారులను కోరారు. ప్రభుత్వ ఆస్తి ప్రజల ఆస్తి కాబట్టి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజల ఆస్తిని రక్షించాలని అధికారులను కోరారు.

నిరుద్యోగులకు సువర్ణావకాశం.. పెద్దపల్లిలో మెగా జాబ్ డ్రైవ్

జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నిరుద్యోగులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. జిల్లా ఉపాధి శాఖ మరియు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రీజినల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 1, గురువారం పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో కల టాస్క్ రీజినల్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగనుందని, ఆసక్తి గల యువతీ, యువకులు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల మధ్య హాజరుకావాలని కోరారు.



చిన్నారుల ఆరోగ్యానికి అల్పాహారం భరోసా

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని హనుమంతునిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ మ్యాదగోని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ఎంతో ముఖ్యమన్నారు. ఉదయం పూట పాఠశాలకు వచ్చే చిన్నారులు ఆకలితో ఇబ్బందులు పడకుండా అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రత మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంతో విద్యార్థులకు పాఠశాల ప్రారంభానికి ముందే అల్పాహారం అందడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



ఖని మెజీషియన్లకు అరుదైన గౌరవం

మేజిక్ రాజాకు గజమాలతో ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త: గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఇంద్రజాలికులు మేజిక్ రాజా, మేజిక్ హరికి అరుదైన గౌరవం లభించింది. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 42వ ఇంద్రజాలికుల సదస్సు మాయాబజార్-2లో వీరిని ఘనంగా సత్కరించారు. దాదాపు 12 గంటలపాటు సాగిన కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన మేజిక్ రాజా తన కంచుకంఠం, చెణుకులు, ఛలోక్తులతో ఆహూతులను అలరించారు. దీంతో నిర్వాహకులు, అతిథులు ఆయనను గజమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సూపర్ సీనియర్ మెజీషియన్స్ పోటీల్లో పాల్గొన్న మేజిక్ హరి తన ప్రతిభతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని సిల్వర్ మెడల్ అందుకున్నారు.కార్యక్రమంలో ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, ఏపీఎంఏ అధ్యక్షుడు జేపీఆర్, కార్యదర్శి, సదస్సు



కన్వీనర్ కేవీవీ కుమార్, డా.ఆర్యల్, మేజిక్ స్టార్ బోస్, యూపీ రాయుడు, జేమ్స్, బాబు నాయుడు, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ గౌరవాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి యతిరాజ్ కాస, సభ్యులు, స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

ఆటల్లోనే ఆరోగ్యం.. క్రీడలతోనే వికాసం..

జిల్లా విద్యాధికారి శారద : సిఐ రంజిత్ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని జిల్లా విద్యాధికారి శారద, సీఐ రంజిత్‌రావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేయాలని సూచించారు. ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లాలోని సుల్తానాబాద్, రామగుండం, మంథని, పెద్దపల్లి జోన్లకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.



కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కాల రవీందర్, జిల్లా పీఈటీ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రమేష్, సురేందర్, నోడల్ అధికారి శోభారాణి, సుల్తానాబాద్ మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్పొరేషన్‌కు నష్టం చేసే ఎజెండాలు రద్దు చేయాలి

గోదావరిఖని,ప్రభాత వార్త: రామగుండం నగరపాలక సంస్థకు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్న ఇటీవల కౌన్సిల్ సమావేశం ఎజెండాలను రద్దు చేయాలని బీఆర్ఎస్, సీపీఐ ఫ్లోర్ లీడర్లు మేకల సమ్మయ్య యాదవ్, మార్కపురి సూర్య కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఏవో బండి ప్రకాష్‌కు వినతిపత్రం సమర్పించారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా 60 డివిజన్లకు రూ.22 లక్షలతో ఎల్ఈడీ ఫ్లడ్‌లైట్లను అద్దెకు తీసుకునే ప్రతిపాదనను వారు ప్రశ్నించారు. అదే మొత్తంతో లైట్లు కొనుగోలు చేస్తే దీర్ఘకాలంలో ప్రజాధనం ఆదా అవుతుందని పేర్కొన్నారు. వీధిదీపాల నిర్వహణకు పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం ద్వారా ఏటా రూ.4.5 కోట్లు చెల్లించే ప్రతిపాదనను కూడా రద్దు చేయాలని కోరారు. నూతన మున్సిపల్ చట్టం-2019లోని సెక్షన్ 65 ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకుడు శనిగరపు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకుడు తోకల రమేష్ పాల్గొన్నారు.

వాసవి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనంతుల రాజు



గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనంతుల రాజును నియమించారు. సోమవారం హైదరాబాద్ చింతల్‌బస్తీలోని మహాసభ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ నియామక పత్రాన్ని అందజేసి, అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా అనంతుల రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లమాచు ప్రభాకర్, వాసవి సేవాదళ్ చైర్మన్ మహంకాళి విజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సిరిసిల్ల సభకు కరీంనగర్ నుంచి వేలాదిగా తరలివెళ్తాం

సీఎం సభను ఘనంగా విజయవంతం చేస్తాం.. కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు

సిరిసిల్లలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన రాజేందర్‌రావు

కరీంనగర్,ప్రభాతవార్త : ఈనెల 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వేలాదిమందితో తరలివెళ్లనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులను పెద్ద ఎత్తున సమీకరించి సభను విజయవంతం చేస్తామని అన్నారు.సీఎం సభ ఏర్పాట్ల నేపథ్యంలో సోమవారం సాయంత్రం సిరిసిల్లలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని రాజేందర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. సభ నిర్వహణ, ప్రజల తరలింపు తదితర అంశాలపై వారితో చర్చించారు.కరీంనగర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలను సిరిసిల్ల సభకు తరలించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేస్తామని రాజేందర్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు



సమన్వయంతో పనిచేసి సభకు పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాటిపల్లి గురుకుల విద్యార్థులకు కంటి పరీక్షలు

మల్యాల, ప్రభాతవార్త; జిల్లా అంధత్వ నివారణ, ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో సోమవారం మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా, పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 49 మంది విద్యార్థులను గుర్తించినట్లు వైద్యులు తెలిపారు, వీరికి జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో ఉచ్నితగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందనీ, ముగ్గురు విద్యార్థులను జిల్లా ప్రధాన ఆసుపత్రికి రెఫెర్ చేశామని తెలిపారు, కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె వైద్యులు స్వాతి, నేత్రాధికారి కె,తిరుపతి, ఫార్మసిస్టు శ్రీలత పాల్గొన్నారు.

నేడు మల్యాల మండల అభివృద్ధి సమీక్ష సమావేశం

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలో వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాల అమలు పై సర్పంచులు, మండల స్థాయి అధికారులతో ఈనెల 29 మధ్యాహ్న 2 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు, సమావేశంలో అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించేందుకు గాను వివిధ శాఖల అధికారులు , సర్పంచులు , ఏఎంసీ, పాక్స్ చైర్మన్లు హాజరు కావాలని కోరారు,

అనుమతి లేని పనులను నిలిపివేయాలని ఫిర్యాదు



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం బలవంతపూర్ శివారులో బి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ సంస్థ పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణం పనులు చేపడుతున్నారని సోమవారం జరిగిన మండల ప్రజావాణిలో బల వంతపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్ ఫిర్యాదు చేశారు, ఈ మేరకు ప్రజావాణి నోడల్ అధికారికి వినతి పత్రం అంద జేశారు, అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అనిల్ కోరారు,

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజావాణి



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకే ఒక్కటి దరఖాస్తు వచ్చాయని ఎంపీడీవో పద్మజ తెలిపారు.పెద్దాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్ట్ ఖాళీగా ఉన్నందున,దానిని భర్తీ చేయాలని దరఖాస్తును సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు,ఎంపీ ఓ శేషయ్య సూరి,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,మండల పశువైద్యాధికారి అభిలాష్ రెడ్డి,మండల విద్యాధికారి ఎస్. లక్ష్మణ్,విద్యుత్ శాఖ ఏఈ హరీష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆర్టీఐ దరఖాస్తుకు 15 నెలలు దాటిన సమాధానం లేదని ప్రజావాణిలో బాధితుడి పిర్యాదు

ముస్తాబాద్ ప్రభాత వార్త: ముస్తాబాద్ మండలానికి చెందిన అబ్రమేని దేవేందర్ స్థానిక మండల కేంద్రము లోని ఓ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన వివరాల కోసం దరఖాస్తు చేసి సుమారు 15 నెలలు గడిచినా పూర్తి సమాచారం అందలేదని బాధితుడు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చాడు.మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారా? గ్రామపంచాయతీకి సమర్పించిన మ్యాప్ ప్రకారమే నిర్మించా?అనే తదితర వివరాలను అతను కోరినట్లు తెలిపారు.దీంతో పాటు పాఠశాల యాజమాన్యం విద్యాశాఖకు సమర్పించిన నిర్మాణ పత్రాలు,ప్లే గ్రౌండ్, ల్యాబ్,లైబ్రరీ,ఫైర్ సేఫ్టీ, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందికి సంబంధించిన వివరాలను కూడా ఆర్టీఐ ద్వారా అడిగినట్లు పేర్కొన్నారు.ఆర్టీఐ దరఖాస్తు స్వీకరించినప్పటికీ పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వలేదని దేవేందర్ వాపోయాడు.ఆర్టీఐ చట్టం నిర్దేశించిన సమయంలో సమాచారం అందాల్సి ఉండగా,నెలలు గడుస్తున్నా స్పందన లేకపోవడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తాడు. తన దరఖాస్తును ఎందుకు పెండింగ్‌లో ఉంచారో విచారణ జరిపి,కోరిన సమాచారాన్ని వెంటనే అందించాలని అధికారులను కోరారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంది.సమాచార హక్కు చట్టం కింద సాధారణంగా నిర్ణీత గడువులో సమాచారం అందించాల్సి ఉండగా,ఒక దరఖాస్తుకు 15 నెలలుగా సమాధానం ఎందుకు దొరకలేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.దరఖాస్తు ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉంది? సమాచారం ఇవ్వడంలో జాప్యానికి కారణం ఏమిటి? బాధ్యులు ఎవరు? అనే అంశాలపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

తాగు, సాగునీరు అందడం లేదని ప్రజావాణిలో గ్రామస్తుల పిర్యాదు



ముస్తాబాద్ ప్రభాత వార్త: చిప్పలపెల్లి గ్రామములో త్రాగునీరు, సాగునీరు అందడం లేదని మండల ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణిలో చిప్పలపెల్లి గ్రామస్తులంతా పిర్యాదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నా చిప్పల పెల్లి గ్రామములో సాగునీటి సమస్య వుండటముతో వ్యవసాయం పూర్తి స్థాయిలో దెబ్బతింటోంది.గ్రామానికి సరైన కాలువలు,సాగునీటి సదుపాయం లేక పంటలు ఎండిపోతున్నాయి. బోర్లు వేసినా ఆశించిన స్థాయిలో పడక పోవడముతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనితో రైతులు పనుల కోసం విదేశాలకు వలస వెళ్తున్నారు. మా చుట్టూ పక్కల వున్న గ్రామాలకు కాలువల ద్వారా నీటిని అందించి చెరువులను నింపుతున్నారు.మా గ్రామానికి కూడా మల్లన్న సాగర్ 12,9 వ ప్యాకేజీ మానేరు కాలువ ద్వారా నీటిని మళ్లించి ముచ్చర్ల మీదుగా చెరువులను నింపీ మాగ్రామ రైతులను ఆదుకోవాలని కోరారు.

చొప్పదండి వార్త



మొబైల్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

మల్యాల, ప్రభాతవార్త; ఈ నెల 30న బుధవారం మల్యాల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ వ్యాన్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు, ఈ మొబైల్ వ్యాన్ శిబిరంలో హెచ్ఐవి, హైప టైటిస్, సిఫిలిస్ పరీక్షలతో పాటు ఛాతి సంబంధించిన ఎక్స్ రేలను కూడా తీయడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా 18 రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 కి పి హెచ్ సి లో వ్యాన్ అందుబాటులో ఉంటున్నందున శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,



విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బహుమతుల ప్రధానం

చొప్పదండి,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు జిల్లా శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 17వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, విద్యార్థుల్లో సమాజం పట్లసేవాభావాన్ని పెంపొందించడమే కాకుండా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడం సేవా సంకల్ప్ అభియాన్ ప్రధా నఉద్దేశమనివ్యాసరచన పోటీలు నిర్వహించామని అన్నారు. మోడీ 25 సంవత్సరాల కాలంలో 13 సంవత్సరాలుగా గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా రెండు సంవత్సరాల పూర్తి చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు మరియు దేశ ప్రజలకు సంక్షేమ పథకాలు క్రింది స్థాయి వరకు అందేలా నిరంతరం పనిచేస్తున్న గొప్ప వ్యక్తి అని ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జిట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, గుర్రం సమర్, బీజేవైయం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్, మహిళా మోర్చా అధ్యక్షులు పెంచికల రమాదేవి,అద్దవెల్లి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, అమరగొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మాదక ద్రవ్యరాలను నిర్మూలించి

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మల్యాల, ప్రభాతవార్త: యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి వాటి నియంత్రణకు పాటుపడాలని మల్యాల ఎస్ఐ సందీప్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు, సోమవారం మల్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నషా ముక్తి భారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా, డ్రగ్స్ మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం అంటూ ప్ల కార్డ్ లతో నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు,



రైతుల సంక్షేమం కోసం పనిచేస్తాం

సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్

చందుర్తి : ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తామని.చందుర్తి సహకార సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు. ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో తనకు చైర్మన్ పదవి వచ్చిందని పదవికి ఎలాంటి మచ్చలేకుండా రైతులకు నాణ్యమైన సేవలు అందించి ముందుకు సాగుతామన్నారు. సహకార సంఘ పరిధిలో రైతులకు నాణ్యమైన



విత్తనాలు. ఎరువులు. సకాలంలో పంట రుణాలను. దీర్ఘకాలిక రుణాలను అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. సంఘ కార్యాలయంలో మూత్రశాలు. మరుగుదొడ్ల నిర్మాణం. గోదాం నిర్మాణం. సీసీ ఏర్పాట్లు . మూడపల్లి గ్రామంలో సంఘ పరిధిలో కొనసాగుతున్న పెట్రోల్ పంపులో జనరేటర్ ఏర్పాటు. తాగునీటి కోసం ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయుటకు తీర్మానించారు. సహకార సంఘ అభివృద్ధికి డైరెక్టర్లతోపాటు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో శ్రీ వర్ధన్. సంఘం డైరెక్టర్లు. రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,

రూ.5.04 లక్షలు ఎప్పుడు ఇస్తారు సీఎం

మిడ్‌మానేరు నిర్వాసితుల త్యాగాలకు న్యాయం ఎప్పుడు?

సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనలో నిర్వాసితుల సమస్యలకు స్పష్టమైన పరిష్కారం ప్రకటించాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

మిడ్‌మానేరు ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు, గ్రామాలు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలు ఏళ్లుగా పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్ తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా నిర్వాసితుల ప్రధాన డిమాండ్ అయిన ఒక్కో కుటుంబానికి రూ. 5,04,000



పరిహారం ఎప్పుడు చెల్లిస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంస్పష్టంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు మిడ్‌మానేరు నిర్వాసితులకు రూ. 5.04 లక్షల పరిహారం ఎప్పుడు ఇస్తారు? చెల్లింపులు ఎప్పుడు ప్రారంభిస్తారు ? ఇంకా ఎన్నాళ్లు నిర్వాసి తులను ఎదురు చూడమంటారు?' ' అని అనుముల భాస్కర్ ప్రశ్నించారు.ప్రాజెక్టు కోసం నిర్వాసితుల నుంచి భూములు, ఇళ్లు తీసుకుని సంవత్సరాలు గడిచిపోయాయని, కానీ వారికి రావాల్సిన పరిహారాలు, పట్టాలు, యువతకు ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు వంటి అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటం బాధాకరమన్నారు. నిర్వాసితులు తమ భూములు, ఇళ్లు త్యాగం చేసినందుకు ప్రతిఫలంగా హామీలు కాదు.. న్యాయమైన పరిహారం, పునరావాసం, ఉపాధి, హక్కులు కావాలని స్పష్టం చేశారు.

వేములవాడ వార్త



రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినన్ని పురస్కరించుకొని, సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా మోడీ 25సంవత్సరాల పాలన పూర్తి చేసుకుంటున్న బీజేపీఎం జిల్లా శాఖ అధ్యక్షులు సంఘ నరేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో బిజెపి జిల్లా నాయకులు ,బోయిన్ పెల్లి మాజీ మండలఅధ్యక్షులు గుడి రవిందర్ రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. వారితో పాటు బోయిన్ పెల్లి బీజేపీఎం మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్ర రెడ్డి, కుడా రక్త దానం చేశారు . ఈ రక్త దాన శిబిరం లొ బీజేపీఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్., గుజ్జ శ్రీనివాసరావు, బిజెపి బోయిన్ పెల్లి మండల శాఖ అధ్యక్షులు పరశురాం, బోయిన్ పెల్లి కోలా అశోక్ జిల్లా నాయకులు వైద్య రామానుజం పెరుక శ్రవణ్,వినయ్ సాగర్, ఏడవెల్లి శశిధర్ రెడ్డి, మనోహర్ బోయిన్ పెల్లిమండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు తిప్పరవేణి శ్రీనివాస్, కనుక రాజు లు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి కల్పించాలి చందుర్తిలో ర్యాలీ

తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

చందుర్తి,సెప్టెంబర్28: ప్రభాతవార్త

బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి కల్పించాలని బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తాహసిల్దార్ భూపతి. ఎంపీడీవో రాధకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన 2014 కటాఫ్ తేదీని ఎత్తివేసి రూ,2016 జీవన భృతిని వెంటనే అందించాలన్నారు.బీడీ కార్మికులను గీత,నేత కార్మికుల



మాదిరిగా గుర్తించి దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. 13 సంవత్సరాలుగా బీడీ కార్మికులకు కొత్త పెన్షన్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రేవంత్ రెడ్డి సర్కారు నూతన పెన్షన్లు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు కె.వి అనసూర్య,బీడీ కంపెనీ టీకేదార్లు.బీడీ కార్మికులు పాల్గొన్నారు.

రైతులతోనే సహకార సంఘం అభివృద్ధి

చైర్మన్ భాస్కరరావు



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

రైతులతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని సింగిల్ విండో చైర్మన్లు బొమ్మెన భాస్కర్‌రావు, చేపూరి గంగాధర్ అన్నారు. కొలనూర్, కోనరావుపేట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు యూరియా యాప్‌తో ఇబ్బంది పడుతున్నామని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యాప్‌ను రద్దు చేయాలని కోరారు. యాప్‌లో యూరియా క్షణాల్లో మాయమవుతుందని ఈ సమస్యను పరిష్కరించి రైతులకు అండగా నిలువాలని కోరారు. అలాగే మరో పది రోజుల్లో వరి ధాన్యం చేతికివస్తుందని, ధాన్యం కొనుగోలు ప్రారంభించి మోలిక సదుపాయాలను కల్పించడంతో పాటు మిల్లర్ల ద్వారా ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. నూతన చైర్మన్లు బదులిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు సొసైటీ అభివృద్ధికి సహకరించాలని, వారి సంక్షేమ ధ్యేయంగా నడుచుకుంటామని పేర్కొన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సీఈవోలు కేశవులు, రాజేశం, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రామస్వామిని అరెస్టు చేయాలి

దళిత సంఘాల డిమాండ్.. పోలీసులకు వినతిపత్రం

ప్రభాత వార్త కోనరావుపేట

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ కోనరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.రామస్వామి అంబేడ్కర్‌పై, దళితులపై అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల ద్వారానే ప్రజాప్రతినిధిగా ఎదిగిన వ్యక్తి అదే రాజ్యాంగ నిర్మాతను అవమానించడం సరికాదన్నారు. దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కూడా వారు ఆరోపించారు.రామస్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకుని 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు స్పందించకపోతే ఈ నెల 30న సిరిసిల్లకు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో నిరసన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత, కుల సంఘాల నాయకులు, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, బావుసాయి పేట ఉప సర్పంచ్ తిక్కల నవీన్, మాదాసు భూమయ్య, పాతకాల రత్నం,మాండాల లింబయ్య,మాండ్రాల ప్రసాద్ బాబు, బత్తుల దీపక్, మందాల అభిషేక్, యాస భాస్కర్,గొట్టే రవీందర్,బత్తుల రవి, రణదీర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో బీసీ ల సమస్యలపై ఉద్యమిద్దాం

బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యం లో భగత్ సింగ్ కు ఘన నివాళులు

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్

భగత్ సింగ్ విగ్రహానికి జయంతి సందర్భంగా పూలమాలవేసి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర మరువలేనిదని ఉద్యమానికి నూతన ఉత్తేజాన్ని తీసుకువచ్చిన మహోన్నతమైన యువ నాయకుడు అని కొనియాడారు.చిన్న వయసులో ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని భగత్ సింగ్ జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.దేశం కోసం తన యొక్క ప్రాణాన్ని తృణప్రాయం గాఅర్పించిన ´గొప్పవిప్లవకారుడుఅని కొనియాడారు.పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్, నాయకులు గణేష్ వంశీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విశ్వ బ్రాహ్మణ సంఘం నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రగిరి గోపాల్ జిల్లా కోశాధికారి కొల్లూరు శంకర్ చారి జిల్లా ఉపాధ్యక్షులు బోగో జి ఆంజనేయులు చారి జిల్లా నాయకులు కసపర్తి హనుమండ్లు ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు.మండల అధ్యక్షులు జగదీశ్వర చారి ప్రధాన కార్యదర్శి ఎదూలపురం ప్రభాకర్ చారికోశాధికారి గంగాధరచారి ఉపాధ్యక్షులు మొగులోజీ లక్షీ ృరాజ్యం ఉపాధ్యక్షులు బూరుగుపెల్లి నరేష్ చారి కార్యవర్గ సభ్యులుకసపర్తి హనుమాండ్లు అక్క పెల్లి శంకరయ్య ఉదారి రమేష్ లక్షీ ృరాజం రాజూరి రాములు లక్ష ృణ చారి నియామకం అయినట్లు తెలిపారు.

మంథని వార్త

బాధితులను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని పన్నూరు గ్రామానికి చెందిన తడక శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి రాగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం పరామర్శించారు. శ్రీనివాస్ ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. అలాగే రామయ్య పల్లె గ్రామంలో దేవునూరి జగన్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. మృతుడు జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల ఆ



కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరవేణి కుమార్ యాదవ్,గాజుల ప్రసాద్, కాపరబోయిన భాస్కర్, అల్లం తిరుపతి, రోడ్డ శ్రీనివాస్ , పుల్లెల కిరణ్ సల్పల సదానందం, కుమార్, మహేందర్, తో పాటు తదితరులు

అభివృద్ధి పేరుతో మంథని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

వెంకటాపూర్ భూమిలో ఒక గుంట ఎస్సీలది ఉన్నా

అంబేద్కర్ రస్తాలో ముక్కు భూమికి రాస్తాం

మంథని ప్రభాతవార్త :

అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మంథని ప్రజలను ఆగం చేస్తున్నదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి పనుల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. మంథనిలో కూరగాయల మార్కెట్‌ను కూల్చివేసి చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీశారని మండి పడ్డారు. ఎన్నో ఏళ్లుగా కూరగాయల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న చిరు వ్యాపారులకు మార్కెట్ తొలగింపుతో తీవ్ర నష్టం జరుగుతుదన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంకటాపూర్‌లో పుట్ట మధుకర్ కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిలో ఒక్క గుంట భూమి ఎస్సీలకు చెందినదని నిరూపిస్తే అంబేద్కర్ రస్తాలో ముక్కు భూమికి రాయడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. మంత్రి శ్రీధర్‌బాబు మెప్పు కోసం



ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. పుట్ట మధుకర్‌పై మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రాజకీయ విమర్శలకు ఆధారాలు ఉండాలని, వ్యక్తిగత ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దన్నారు. మంథని అభివృద్ధి, ప్రజా సమస్యలపై తమ నాయకుడు పుట్ట మధుకర్, బీఆర్ఎస్ నాయకులు నిరంతరం ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాచీడి రాజుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, ఎస్కే. యాకూబ్, వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మ ణ్, కాయితీ సమ్మయ్య, కొత్త బాలయ్య, ఎరుకల రవి, పెగడ శ్రీనివాస్, రోడ్డ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, పోలు కనకరాజు, పుట్ట రాములు, మల్లేష్‌లు పాల్గొన్నారు.





హరిపురం గ్రామ కొత్త చెరువును ఇతర గ్రామాల మత్స్యకార సొసైటీలో కలపవద్దు

ముత్తారం, ప్రభాతవార్త:

హరిపురం గ్రామ కొత్తచెరువును ఇతర గ్రామాల మత్స్యకార సొసైటీలో కలపవద్దని సర్పంచ్ మెంగని సమత తిరుపతి విజ్ఞప్తి చేశారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చెరువు నిర్మాణం నాటి నుంచి హరిపురం గ్రామ ఆధీనంలోనే ఉందని, పన్నులు కూడా గ్రామస్తులే చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ కులస్తుల సంఖ్య తక్కువగా ఉండటంతో సొసైటీ ఏర్పాటు కాలేదని, దళితులు, ముదిరాజ్ కులస్తులను కలిపి హరిపురం గ్రామానికే ప్రత్యేక మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇతర సొసైటీలో విలీనం చేస్తే వెంటనే రద్దు చేసి మా గ్రామానికి కొత్త సొసైటీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుర్రాల రాజయ్య, యార రాజయ్య, ఎండీ రాజ్ మహమ్మద్, రామంచ సమ్మయ్య పాల్గొన్నారు.

పారుపల్లి గ్రామంలో నుంచి ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం

సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

ముత్తారం, ప్రభాతవార్త:

గోదావరిఖని నుంచి జమ్మికుంటకు నడిచే గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును పారుపల్లి గ్రామంలో నుంచి నడిపేందుకు ప్రారంభమయ్యింది. గ్రామస్తుల ప్రయాణ ఇబ్బందులను తొలగించేందుకు సర్పంచ్ చొప్పరి సంపత్ గతంలో గోదావరిఖని డిపో మేనేజర్‌ను కలిసి విన్నవించారు. దీంతో స్పందించిన డిఎం పారుపల్లి గ్రామంలో నుంచి ఈ బస్సు సేవలను సోమవారం ప్రారంభించారు. ఈ సేవలతో ప్రయాణికులకు ఇబ్బందులు తొలగుతాయని, ఈ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రారంభించేందుకు కృషి చేసిన సర్పంచ్ చొప్పరి సంపత్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పెద్దపల్లి బస్సును కూడా



గ్రామంలో నుంచి నడిపించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ అంబటి చంద్రమోళి, గ్రామ యూత్ అధ్యక్షుడు కారుపకాల శ్రీకాంత్, రాజశేఖర్, బైరాం రాజు, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలరావు, పీక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం కోసం యువకుల పాదయాత్ర అభినందనీయం

భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ

మంథని ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజల కు అన్యాయం చేస్తున్నా రేవంత్‌రెడ్డి నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ గెలుపొందాలని కోరుతూ సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురికి చెందిన బుర్ల వెంకటేష్, కొండ వెంకటేష్, లక్కెపూర్ గ్రామానికి చెందిన మంథని బన్నీ పాల్ లు మంథని నుంచి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు చేపట్టిన పాదయాత్రను మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియంత పాలన



కొనసాగిస్తోందన్నారు. . ప్రతిపక్ష నాయకులు గొంతువిప్పితే పోలీస్ నిర్భందాలు దాడులు చేస్తున్నారని వారు అన్నారు. ప్రజలు మేల్కోవాలని, యువతలో చైతన్యం రావాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథనిలో ఎమ్మెల్యేగా బహుజన బిడ్డ పుట్ట మధు గెలువడం ఖాయమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజావంచన పాలన చేస్తున్నారని, ఈ పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని యువకులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా

అనారోగ్య బాధితుడిని పరామర్శించిన

మండల పద్మశాలి సంఘం నాయకులు

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన తడక శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చిన నేపథ్యంలో సోమవారం ఆయన నివాసానికి వెళ్లిన రామగిరి మండల పద్మశాలి సంఘం నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారి సదానందం, మండల ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు వైకుంఠం, గ్రామ అధ్యక్షులు కట్టెకోల సంపత్, బొద్దుల సురేష్, తాటికొండ శంకర్, కుంట శంకర్, చిందం కుమారస్వామి, దాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

బోధన సర్పంచ్ కొండవేణ దివ్య



రామగిరి ప్రభాతవార్త

విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధన అందుతుందని నాగ పెళ్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం నాగ పెళ్లి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థులకు యూనిఫాంలను సర్పంచ్ దివ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో విద్యా వృద్ధిని ప్రోత్స హించడమే లక్ష ్యంగా విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా యూనిఫాం, బుక్స్, మెనూ ప్రకారం టిఫిన్స్, భోజనం అందిస్తుందని కావున విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకొని చక్కటి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.

భూగర్భ జలాల పరిరక్షణకు శ్రీకారం... ఇంకుడు గుంతల నిర్మాణం

సర్పంచ్ మెంగని సమత తిరుపతి

ముత్తారం, ప్రభాతవార్త:

భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి అన్నారు. ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలోని పాఠశాల, చేతి పంపుల వద్ద ఇంకుడు గుంతలకు సోమవారం సర్పంచ్ ముగ్గ పోసి పనులను ప్రారంభించారు. నీటి ఎద్దడికి చెక్ పెట్టాలంటే ఇంకుడు గుంతలు ఏకైక మార్గమని, ఇంకుడు గుంతల నిర్మాణంతో చుక్క నీరు వృథా కాకుండా భవిష్యత్‌కు భరోసా కల్పించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, టీఏ అంజన్న, వార్డు సభ్యులు అడ్డూరి మోహన్, రామంచే స్వరూప, రాజేష్, మేట్ రవి, అంగన్వాడీ టీచర్ శ్రీపెల్లి సరోజన, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలు విద్యార్థులకు ఆదర్శం

పెగడపల్లి, ప్రభాతవార్త:

నందగిరి ఎంపీపీఎస్ తెనుగు వాడ పాఠశాలలో సోమవారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాట్ల వెంకటేశం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు భగత్‌సింగ్ జీవిత చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను వివరించారు.భారత స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే భగత్‌సింగ్ చేసిన పోరాటం, ప్రజల్లో



చైతన్యం కలిగించేందుకు చేపట్టిన కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహీరా బేగం, స్వాతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ ప్రారంభోత్సవానికి రావాలని శృంగేరి పీఠాధిపతికి మంత్రి ఆహ్వానం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన అనంతరం నిర్వహించే ప్రారంభోత్సవానికి హాజరుకావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శృంగేరి పీఠాధిపతి జగద్గురులను ఆహ్వానించారు. శృంగేరి పీఠాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సోమవారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ, జీర్ణోద్ధరణకు సంబంధించిన పత్రాలను జగద్గురులకు అందజేశారు. శాస్త్ర, సాంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు వివరించగా, పనులు ప్రారంభించి వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని జగద్గురులు సూచించినట్లు మంత్రి తెలిపారు.ఆలయ ప్రారంభోత్సవానికి హాజరుకావాలన్న తమ ఆహ్వానానికి జగద్గురులు అంగీకరించారని పేర్కొన్నారు.అదేవిధంగా ధర్మపురి శ్రీ యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు కూడా చేపట్టాలని



జగద్గురులు సూచించారని,2027 గోదావరి పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి వివరించారు. పుష్కరాలు ముగిసిన వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం



పెగడపల్లి, ప్రభాతవార్త:

రాంబద్రునిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాశవేని కుమార్ హాజరై మాట్లాడారు. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడంతో పాటు రక్తహీనత, పోషకాహార లోపాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎద్దు కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్‌వాడీ కార్యకర్త పుష్పలత, ఆశా కార్యకర్త, ఫీల్డ్ అసిస్టెంట్, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ.. జిల్లా స్థాయికి విద్యార్థినులు



పెగడపల్లి, ప్రభాతవార్త

:పెగడపల్లి ఆదర్శ పాఠశాలలో సోమవారం సోషల్ టీచర్ల ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన డి. అక్షయ, ఎస్. సాహితి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో పార్లమెంటరీ విధానం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించారు.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, సోషల్ టీచర్లు సంధ్యారాణి, సుధాకర్, చంద్రలేఖ పాల్గొన్నారు

క్రీడల్లో కేజీబీవీ విద్యార్థినుల సత్తా

పెగడపల్లి, ప్రభాతవార్త:

కోరుట్లలో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ 2026లో కేజీబీవీ పెగడపల్లి విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు. కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన బి. రాజస్విని, ఎస్. సంజన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే ఖోఖో పోటీల్లో బి. అక్షయ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది.విద్యార్థినులు సాధించిన విజయాల పట్ల పాఠశాల ప్రత్యేక అధికారి ప్రమిత, ఉపాధ్యాయినులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులను



అభినందించి, రానున్న పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షి ంచారు.

అనారోగ్యంతో బాధపడుతూ వివాహిత ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వివాహిత జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. శంకర్రావుపేట గ్రామానికి చెందిన గాజుల లత (48) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ గడ్డలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం తన



వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. మృతురాలి తమ్ముడు గోలి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

శ్మశానవాటికకు విద్యుత్ సౌకర్యం

పెగడపల్లి, ప్రభాతవార్త:వెంగళాయిపేట గ్రామంలోని పోచమ్మ ఆలయం నుంచి శ్మశానవాటిక వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వైర్లు బిగించే పనులు చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా శ్మశానవాటికకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ సహకారం అందించారు. దీంతో రాత్రి వేళల్లో శ్మశానవాటికకు వెళ్లే గ్రామస్థులకు సౌకర్యం కలగనుంది.ఈ సందర్భంగా సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతికి గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్, ఉపసర్పంచ్ కుంచె రాజేందర్, వార్డు సభ్యులు తోట కవిత, లక్ష్మీ నారాయణ, కాంట్రాక్టర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త





అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమం

బుగ్గారం ప్రభాతవార్త

శేఖల్ల అంగన్వాడీ కేంద్రం లో సోమవారం రోజున సామాజిక వేడుకలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కేవలం 6 నెలల వరకు తల్లిపాలు మాత్రేమే పట్టించాలని 7వ నెల నుండి అనుబంధ పోషకాహారం మెత్తని ద్రవ రూపంలో తల్లి పాలతో పాటు ఇవ్వాలని, 2 సంవత్సరాల వరకు తల్లి పాలు కొనసాగించడం వలన మానసిక శారీరక సాంఘిక అభివృద్ధి అనేది ఈ వయసులోనే జరుగుతుంది అంతేకాకుండా పిల్లలకు ఆహారం తినిపించే ముందు పరిశుభ్రతతో పాటు ప్రశాంతమైన వాతావరణం ఓపికతో తినిపించాలి అని అంగన్వాడీ టీచర్ పర్స తబిత వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ , ఉప సర్పంచ్ నర్ల బుచ్చయ్య , వార్డు సభ్యులు నంది అంజలి, వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే సంఘం లక్ష్యం



ధర్మపురి, ప్రభాతవార్త:

రైతుల శ్రేయస్సు, వారి అవసరాలే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రధాన లక్ష్ యమని సంఘం అధ్యక్షుడు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ధర్మపురిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు గ్రామాల్లో ఎరువుల గోదాములు నిర్మించినట్లు తెలిపారు. సంఘ సభ్యులంతా రైతు ఉత్పత్తి సంస్థలో సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం గోదాముల నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో రైతులకు రుణాల మంజూరు, రుణాల వసూళ్లు, జమఖర్చులు, రైతు ఉత్పత్తి సంస్థ సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించారు.ఈకార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు షేర్ల రాజేశం, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, సంఘ సీఈఓ అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ధర్మపురి,ప్రభాతవార్త.

ఆవోపా ధర్మపురి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జక్కు రవీందర్, అధ్యక్షులుగా రంగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జొన్నల వీరేశం, కోశాధికారి అక్కనపల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ముత్యపు, రమేష్, దొంతుల శ్రీధర్, సాధు శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొండ వినయ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆవోపా జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేశని శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించిన ఇట్టి ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఆవోపా సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైశ్య సంఘం నాయకులు సాయిని శ్రీనివాస్, గనిశెట్టి రవీందర్, గునిశెట్టి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆకలితో అలమటించవద్దనే సంకల్పంతో అల్పాహార కార్యక్రమానికి శ్రీకారం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ అల్పాహార కార్యక్రమం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద విద్యార్థులు ఆకలితో అలమటించవద్దనే సంకల్పంతో అల్పాహార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హరే రామ హరే కృష్ణా ట్రస్టు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హరే రామ హరే కృష్ణా ట్రస్టు భాగస్వామ్యంతో ఉదయం పూట అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, గత ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచకుండా మోసం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి అండగా నిలిచామని గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిందని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో డెబ్భై కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ బడులను ఆధునీకరిస్తున్నామని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు గొప్ప చదువులు చదువుకొని నైపుణ్యం కలిగిన వారని, అందరూ తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. రెండు వందల కోట్ల రూపాయలతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని, అన్ని కుల మతాలకు చెందిన వారందరూ ఒకే విధంగా సామాన్యంగా ఉండే దిశగా ఈ పాఠశాల రూపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, తహశీల్దార్ దండిగా రాజయ్య, ఎంఈఓ టి.సురేందర్ కుమార్‌తోపాటు కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కమిషనరేట్‌లో వివిధ కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులపై సీపీ సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: నిందితులకు శిక్షలు పడేలా పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని వివిధ కేసుల దర్యాప్తు, విచారణ మరియు పెండింగ్ కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరగాలంటే అసలైన నేరస్థులకు శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు, న్యాయపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. కేసుల విచారణలో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర కూడా అత్యంత కీలకమని తెలిపారు. ఎఫఐఆర్ నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు వరకు ప్రతి దశలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కోర్టులో విచారణ సమయంలో అవసరమైన సాక్ష్యాధారాలను, సాక్షులను సమర్థవంతంగా సమర్పించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో ఎక్కడైనా సమన్వయ లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా కేసుల విచారణను నిరంతరం



పర్యవేక్షిస్తూ, నిందితులకు శిక్షలు పడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తద్వారా బాధితులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన న్యాయవ్యవస్థ కోసం పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, నంది రవీందర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మంచిర్యాల, నహీదా ఫర్వీన్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అర్థ కుమార్, ప్రాసిక్యూటర్ మంథని, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ విద్యాసంస్థల పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి


రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజువీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రెసిడెన్షియల్ విద్యాసంస్థల పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. సోమవారం పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు వారికి అందుతున్న మోలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఆహార విషబాధ, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటుచేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆహారం తయారీ, నిల్వలో ప్రామాణిక నిర్వహణ విధానాలను పాటించాలని, నాణ్యత, పారిశుధ్యం, హాజరు, వంటశాలల ఆధునీకరణను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. డ్యాష్‌బోర్డ్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో వివరాలు





నమోదు చేయాలని, ప్రతికూల నివేదికలపై వెంటనే విచారణ జరపాలని స్పష్టం చేశారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వెచ్చని నీరు, దుప్పట్లు అందజేయాలని, అద్దె భవనాల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులకు శిక్షణతో పాటు దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, బీసీ గురుకులాల కోఆర్డినేటర్ మణిదీప్తి, జిసిడిఓ కవిత, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అధికారి శ్రీనాథ్, మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలల అధికారి భాగ్యలక్ష్మి, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల శ్రీలత, అశోక్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు తక్షణ న్యాయం చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గ్రీవెన్స్ డే వేదికగా బాధితుల నుండి అర్జీలు స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ప్రజలు, బాధితులు తమ సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకునేందుకు పోలీసులను ఆశ్రయించాలని ఆయన సూచించారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి, చట్టపరమైన నిబంధనల మేరకు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఉద్యోగాల భర్తీకి 4 దరఖాస్తుల ఆహ్వానం


జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర అన్నారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను వెల్లడించారు. లాబ్ టెక్నీషియన్ పోస్టులు 8, స్టాఫ్ నర్స్ పోస్టులు 15, ఎంఎల్‌హెచ్‌పి పోస్టులు 8, ఎస్టీఎలఎస్ పోస్టులు 2, ఏఎనఎం పోస్టులు 3, ఫార్మసిస్ట్ పోస్ట్ 1, పాథాలజిస్ట్ పోస్ట్ 1, అలాగే ఓబిజి స్పెషలిస్ట్ పోస్టులు 2 చొప్పున మొత్తం ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు మరియు దరఖాస్తుల కొరకు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆ ప్రకటనలో సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుకలెక్టరేట్‌లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం నగరం కేసీఆర్ కాలనీకి చెందిన యం.డి. అహ్మోదొద్దిన్ తాను వికలాంగుడినని, బి.కాం పూర్తి చేశానని, తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన అజిమా బేగం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లె గ్రామానికి చెందిన దాసరి రాజారెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 290, 291 లోని 8 గుంటల భూమి సాదా బైనామ ద్వారా కొనుగోలు చేశామని, తమకు పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారి పెద్దపల్లికి రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కుల అహంకారం తో దళితుని పై దాడి చేసి భారత రాజ్యాంగ నిర్మాత

అంబేద్కర్ పై అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఎమ్మార్పీఎస్ మండల నాయకులూ మల్లారపు చందు మాది

బోయిన్ పల్లి ప్రభాత వార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అలాగే దళిత యువకుని పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు చింతపంటి రామస్వామి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బోయిన్ పల్లి ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ రాజన్నసిరిసిల్ల జిల్లా నాయకుడు చింతపంటి రామస్వామి దళితుని పట్ల వివక్షతతో అహంకారపూరిత వ్యాఖ్యలతో చందుర్తి మండ్నల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దళితున్ని అలాగే అంబేద్కర్ పై పరుష పదజాలంతో మాట్లాడిన తీరు సభ్య సమాజాన్ని కలచి వేసిందని పేర్కొన్నారు.రాజ్యాంగం ద్వారా కల్పించిన పదవులను చేపట్టి అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పథకాలు ఇవ్వమని బెదిరింపులకు పాల్పడడం తో పాటు దళితులను దూషించడం పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు, అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులూ మల్లరపూ చందు మాదిగ, ప్రవీణ్ నరేశ్ తిరుపతి మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేయని పర్యటనలెందుకో

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఉత్తేయనా అంటూ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేయలేదు, సీఎం పర్యటనలెందుకు చేస్తున్నారో ఏ ఒక్కరికి అర్థం కావడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసేందుకే సీఎం సిరిసిల్ల పర్యటనకు వస్తున్నారని విమర్శించారు. మల్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. అందులో భాగంగానే మెట్ట ప్రాంతమైన కోనరావుపేటలో మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్9ను నిర్మించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం ప్రాజెక్టు క్రింద మిగిలిపోయిన కాలువ పనులను కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. 3 టీఎంసీల నీటితో నింపాల్సిన ప్రాజెక్టు 0.5టీఎంసీ నీటిని కూడా నింపలేదన్నారు. అంతేకాకుండా రూ.166కోట్లతో నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టుకు లిఫ్ట్!! పనులు చేయాల్సి ఉండగా, తట్టెడు మట్టిని కూడా తీయలేదని, ఎక్కడిపనులు అక్కడే వదిలేసిందన్నారు. అలాగే గత ప్రభుత్వం మూలవాగుపై హైలేవల్ వంతెనల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేసి ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదని దీంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదని విమర్శించారు. సీఎం రేవంతరెడ్డికి అభివృద్ధి పట్టదు కానీ ప్రతిపక్ష నేతలపై బూతుమాటలు తిట్టడం, బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఏమి అభివృద్ధి చేశారని జిల్లాలో పర్యటిస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ చేసిన అభివృద్ధి పనులు చూసిపోవడమే తప్ప మరోటి లేదని విమర్శించారు. ఇప్పటికైన జిల్లాలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే కాంగ్రెస్ భరతం పట్టాడానికి సిద్ధమయ్యారని చేశారు. ఇక్కడ సెస్ వైస్చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, నేతలు గోపు పర్శరాములు, అనుపాటి భూంరెడ్డి, వంశీ, శ్రీనివాస్, నవీన్,శివ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ చైర్మన్‌గా

లాయక్ పాషా ఏకగ్రీవం

..మిగిలిన అర్హులకు స్థలాలు.. కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం

..వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ ప్రాంతంలో వనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో ముందడుగు పడింది. వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ చైర్మన్‌గా లాయక్ పాషా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆయనకు బాధ్యతలు అప్పగించింది.ఇప్పటికే వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో సర్వే నంబర్ 391లో జర్నలిస్టులకు మంజూరైన నివేశన స్థలాలతో కాలనీ రూపుదిద్దుకుంటోంది. స్థలాలు మంజూరు కావడం ఒక దశ మాత్రమేనని, వాటిని పూర్తిస్థాయి నివాసయోగ్యమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు పేర్కొంటున్నారు.కాలనీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంహౌసింగ్ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లాయక్ పాషా మాట్లాడుతూ.. ఇప్పటికే మంజూరైన స్థలాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. జర్నలిస్టులందరి సహకారంతో కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామన్నారు.60 మంది జర్నలిస్టుల స్థలాల కోసం కృషివర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన ప్రక్రియలో గతంలోనూ లాయక్ పాషా కీలకంగా పనిచేశారు. సుమారు 60 మంది జర్నలిస్టులకు నివేశన స్థలాలు కల్పించేందుకు జరిగిన ప్రయత్నాల్లో భాగస్వామ్యమయ్యారు. కాలనీకి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారానికి కృషి చేశారు.బోర్లాయి ఏర్పాటు.. ఇంటి నంబర్.. విద్యుత్ సౌకర్యంజర్నలిస్టు కాలనీలో తొలి అడుగులు ఇప్పటికే పడ్డాయి. బోర్లాయి ఏర్పాటు చేసి నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో పాటు ఇంటి నంబర్ తీసుకునే ప్రక్రియ కూడా చేపట్టారు. కాలనీకి విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో మౌలిక వసతుల ఏర్పాటులో మరో ముందడుగు పడింది.నీటి సమస్య పరిష్కారానికి రెండు బోర్లుకాలనీకి అవసరమైన మౌలిక వసతులపై ఇటీవల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు లాయక్ పాషా తెలిపారు. జర్నలిస్టు కాలనీ అవసరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా రెండు బోరుబావులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. బోర్లు అందుబాటులోకి వస్తే కాలనీలో నిర్మాణ పనులు చేపట్టే జర్నలిస్టులకు, భవిష్యత్తులో నివాసం ఏర్పరుచుకునే కుటుంబాలకు నీటి సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉంది.మిగిలిన అర్హులకూ స్థలాలే లక్ష్యంప్రస్తుతం స్థలాలు మంజూరైన జర్నలిస్టులతో పాటు ఇంకా కొంతమంది అర్హులకు నివేశన స్థలాలు అందాల్సి ఉందని లాయక్ పాషా తెలిపారు. అసలు సవాలు.. కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంహౌసింగ్ సొసైటీకి చైర్మన్‌గా నియామకం కావడం కంటే, ఇప్పటికే మంజూరైన స్థలాలను అన్ని సౌకర్యాలతో కూడిన పూర్తిస్థాయి జర్నలిస్టు కాలనీగా తీర్చిదిద్దడమే అసలు సవాలని లాయక్ పాషా అన్నారు. భూమి, రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులతో పాటు మిగిలిన అర్హులైన జర్నలిస్టులకు స్థలాల సాధన, ప్రభుత్వ శాఖలతో నిరంతర సమన్వయం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం మరింత ముందుకు సాగుతామని లాయక్ పాషా పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులందరినీ కలుపుకొని కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.లాయక్ పాషా హౌసింగ్ సొసైటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా పుర ప్రముఖులు, న్యాయవాదులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, సహచర జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



సింగిల్ విండో చైర్మన్ కు సన్మానం

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గసి కంటి ప్రభాకర్ ను నర్సింగాపూర్ గ్రామానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ నేరళ్ల రమేష్ గౌడ్ సోమవారం శాలువాతో సన్మానించారు. అలాగే మర్రిగడ్డ గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపూరి బాలకృష్ణ రెడ్డి ని కూడా సన్మానించారు. సింగిల్ విండో చైర్మన్ రైతులకు మంచి సేవలు అందించాలని రమేష్



డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం..

నషా ముక్త సమాజాన్ని నిర్మిద్దాం



ప్రభాత వార్త కోనరావుపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'నషా ముక్తి యువ ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, స్టూడెంట్ కౌన్సిలర్ బి. భూమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కోనరావుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి (ఎంహెచ్ఓ) జె. సురేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసైతే ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని, విద్యార్థులు తమ జీవితాన్ని బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు.బి భూమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సరైన అవగాహన కలిగి ఉండాలని, వాటికి దూరంగా ఉంటూ శారీరక, మానసిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, పీహెచ్‌సీ సూపరింటెండెంట్ రక్షణ్, అధ్యాపకులు సుధాకర్, శ్రీనివాస్, అశోక్‌కుమార్, భారత్, నాన్‌టీచింగ్ సిబ్బంది కర్ణాకర్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నార

రైతుల సంక్షేమమే సింగల్ విండో లక్ష్యం



సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్

ప్రభాతవార్త కోనారావుపేట

రైతుల సంక్షేమమే సింగల్ విండో లక్ష్యం సహకార సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని అని సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో తనకు చైర్మన్ పదవి వచ్చిందని పదవికి ఎలాంటి మచ్చలేకుండా రైతులకు నాణ్యమైన సేవలు అందించి ముందుకు సాగుతామన్నారు. సహకార సంఘ పరిధిలో రైతులకు నాణ్యమైన విత్తనాలు. ఎరువులు. సకాలంలో పంట రుణాలను. దీర్ఘకాలిక రుణాలను అందజేసేందుకు కృషి చేస్తానన్నారు.. సహకార సంఘ అభివృద్ధికి డైరెక్టర్లతోపాటు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య సర్పంచులు కాశీరాం లక్ష్మారెడ్డి కేడీసీసీ మేనేజర్ దేవరాజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానకసత్యం సంఘం డైరెక్టర్లు. మార్కెట్ డైరెక్టర్లు రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,

శ్మశానవాటికకు విద్యుత్ సొకర్యం

పెగడపల్లి, ప్రభాతవార్త:



వెంగళాయిపేట గ్రామంలోని పోచమ్మ ఆలయం నుంచి శ్మశానవాటిక వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వైర్లు బిగించే పనులు చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా శ్మశానవాటికకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారం అందించారు. దీంతో రాత్రి వేళల్లో శ్మశానవాటికకు వెళ్లే గ్రామస్థులకు సౌకర్యం కలగనుంది.ఈ సందర్భంగా సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతికి గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్, ఉపసర్పంచ్ కుంచె రాజేందర్, వార్డు సభ్యులు తోట కవిత, లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ రాజేశ్వర్, తదితరులు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అధికారుల తీరుపై ఫిర్యాదు

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన కాయితి శంకర్

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల అధికారుల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త కాయితి శంకర్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా వినతిపత్రం సమర్పించారు.జిల్లాలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య అధికారులు సరియైన సమయానికి విధులకు హాజరుకాకుండా, డ్యూటీ వేళల్లోనే ప్రైవేటు ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే,జిల్లాలోని హోటళ్లు,టిఫిన్ సెంటర్లు,బేకరీలలో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తున్నప్పటికీ సివిల్ సప్లై అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మరోవైపు పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు ఉచితంగా అందించాల్సిన మంచినీరు,గాలి,



మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు.జిల్లా ఆహార భద్రతా అధికారి హోటళ్లు, ఐస్‌క్రీమ్, జ్యూస్ సెంటర్లపై తనిఖీలు చేపట్టకపోవడంతో వ్యాపా రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నాణ్యత లేని ఆహారాన్ని విక్రయిస్తున్నారని, ఇది ప్రజల ఆరోగ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

గణేష్ నిమజ్జనోత్సవాల్లో విశేష సేవలందించిన వారికి ప్రశంస పత్రాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్స వాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించడంలో పోలీస్ శాఖకు సహకరిస్తూ విశేష సేవలు అందించిన ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమజ్జన బందోబస్తులో పాల్గొన్న 107 మందికి ప్రశంస పత్రాలను అందజేసి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. గణేష్ నిమజ్జనోత్స వాల సందర్భంగా నిమజ్జన ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సిబ్బందితో సమన్వయంతో ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, ట్రాఫిక్‌ను నియం త్రించడం, శోభాయాత్ర మార్గాల్లో ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు పోలీసులకు అవసరమైన సహకారం అందించారని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భవిష్యత్తులో పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించేందుకు ఆసక్తి చూపితే, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విషయంలో పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు తీసు కుంటామని ఎస్పీ తెలిపారు.ప్రశంస పత్రాలు అందుకున్న ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులు తమ సేవలను గుర్తించి ప్రోత్సహించినందుకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిర్వహించే కార్యక్రమాల్లో భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు కరుణాకర్, ఆరిఫ్ అలీ ఖాన్,వేణు,ఎస్.ఐ లు కుమారస్వామి,మహేష్, సుప్రియా, వాల్మీకి సేవా భారతి న్నుడి సుబ్రహ్మణ్యం,సంపూర్ణ చారి, 9వ బెటాలియన్ ఎన్‌సీసీ అదికారులు రాజు , ఎస్‌కేఎన్‌ఆర్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, మరియు ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అసౌకర్యాలు కల్పించవద్దు

విద్యలో మౌలిక సతులలో భోజనాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలి

ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు-విద్యార్థుల హాజరు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు

శీతాకాలం దృష్ట్యా వెచ్చని నీరు, దుప్పట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలి

దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు

డ్యాష్‌బోర్డ్, ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలి

రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ..బి. సత్య ప్రసాద్.. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలను క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ..ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు.. వంటి ఘటనలు చోటు చేసుకోవడం పై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. సాధ్యమైన చోట్ల వంటశాలల ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా, ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించి, వాటి వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులు, సమస్యల పరిష్కార చర్యలను కూడా పోర్టల్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు.జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ఏదైనా ప్రతికూల నివేదిక వచ్చినప్పుడు సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సీఎస్ సూచించారు. తప్పుడు సమాచారం ప్రచారంలో ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, వాస్తవంగా ఏదైనా సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను ప్రస్తుతం డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని సీఎస్ ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు చేపట్టాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా నవీకరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల పర్యవేక్షణ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలకు మోక్షం లభించేనా?

సిరిసిల్లకు సీఎం రాక..

ఇల్లంతకుంట సమస్యలపై ఆశలు

కాలువలు,రోడ్లు,సాగు నీరు,విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరీక్షణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో ఇల్లంతకుంట మండల ప్రజల్లో పలు సమస్యల పరిష్కారంపై ఆశలు చిగురిస్తున్నాయి. మండలానికి ఏమైనా వరాలు కురిపిస్తాడా అనే ఆశలు ప్రజల్లో నెలకొన్నాయి.

జిల్లా పరంగా సిరిసిల్ల జిల్లాలో ఉన్నప్పటికీ..

ఇల్లంతకుంట మండలం మానకొండూరు నియోజకవర్గ పరిధిలో ఉండటంతో కొన్ని సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్లుగా వెంటాడు తున్న సమస్యలుమండలంలోని ఆయా గ్రామాలకు



సంబంధించి రహదారులు, అసంపూర్తిగా ఉన్న కాలువలు, సాగునీరు,విద్యుత్ తదితర సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నాయి. గత ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతున్న సమస్యలకు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు...

సాగునీటిపై రైతుల ఆశలు..

మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించే విషయంలో కూడా సమస్యలు కొనసాగుతున్నాయి.సాగునీటి కోసం రైతులు పలుమార్లు ఆందోళనలు,ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయి.పంటలకు సకాలంలో నీరు అందక రైతులు నష్టపోతున్నారని పేర్కొంటున్నారు.

విద్యుత్ సమస్యలపైనా ఫిర్యాదులు..

వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరా,గ్రామాల్లో నెలకొంటున్న ఇతర విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మెరుగువర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు...

వినతులు అందిస్తారా?..

ముఖ్యమంత్రి నేరుగా సిరిసిల్లకు వస్తున్న నేపథ్యంలో ఇల్లంతకుంట మండల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్తారా? సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందిస్తారా? అనే చర్చ మండలంలో సాగుతోంది.ముఖ్యమంత్రి పర్యటన తోనైనా సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుం దేమోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

చలో సిరిసిల్ల.... హస్తం వర్సెస్ గులాబీ..

సిరిసిల్ల వేదికగా సీఎం రేవంత్

పొలిటికల్ శంఖారావం!రేపు

బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు


సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ అధినేత, సీఎం రేవంత్ రెడ్డి అడుగుపెడుతున్నారు. ఈ నెల 30న (రేపు) నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రత్యర్థిని ఆయన సొంత భూమిలోనే దెబ్బకొట్టే వ్యూహంతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి.

గులాబీ కోటపై 'హస్తం' కన్ను.. భారీగా సీఎం కటౌట్లు!

గత రెండు మూడు రోజులుగా సిరిసిల్ల పురవీధులన్నీ కాంగ్రెస్ ఫ్లెక్సీలు, భారీ కటౌట్లు, త్రివర్ణ పతాకాలతో నిండిపోయాయి. ప్రధాన చౌరస్తాల నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం రేవంత్ రెడ్డి కటౌట్లతో పట్టణమంతా సందడి వాతావరణం నెలకొంది. సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో, రాబోయే సభ ద్వారా నియోజకవర్గంలో రాజకీయాన్ని తమవైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది.

సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని ఖాళీ స్థలాన్ని సభా వేదికగా ఎంపిక చేసి, వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా భారీ వాటర్‌ప్రూఫ్ పంది ళ్లతో శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. సీఎం



పర్యటనను విజయవంతం చేసేందుకు గత నాలుగైదు రోజులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరు లక్ష్మణ్, వాకటి శ్రీహరిలు పర్యటించగా ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు తదితర ముఖ్య నేతలు ఇక్కడే ఉంటూ ఏర్పాట్లను అంగుళం అంగుళం పరిశీలిస్తున్నారు. రికార్డు స్థాయిలో జనాన్ని సమీకరించి తమ బలాన్ని నిరూపించుకునేందుకు మండలాల వారీగా ఇన్చార్జులను నియమించారు. సభా ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడగా, "సిరిసిల్ల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రేవంత్ రెడ్డి రాకతో ఇక్కడి ప్రజలకు, రైతులకు నిజంగానే పంట పండినట్లే" అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా సిరిసిల్ల సమగ్ర అభివృద్ధికి సరికొత్త బాటలు పడతాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

నేతన్నల ఆశలు: 'వర్కర్ టు ఓనర్' సాకారమయ్యేనా? వరాల జల్లు ఉందునా?

సిరిసిల్లను ప్రధానంగా వేధిస్తున్నది చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు. కార్మికులను యజమానులుగా మార్చాలనే గొప్ప సంకల్పంతో అప్పట్లో అపారెల్ పార్కు నిర్మించినా, అందులోని షెడ్లు నేడు ధాన్యం నిల్వ చేసే గోదాములుగా మారిపోవడంపై కార్మికుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది.

పవర్ లూమ్ కార్మికులకు రావాల్సిన బకాయిలు, చేనేత రంగానికి ఊపిరి పోసే సంక్షేమ పథకాలపై సీఎం ప్రకటన చేస్తారా?

వర్కర్ టు ఓనర్ కార్మికులను యజమానులను చేసే ప్రతిపాదనను ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టాలెక్కిస్తుందా అని కార్మిక కుటుంబాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

ఇటు సీఎం పర్యటన ఖరారు కావడంతోనే ప్రత్యర్థి బీఆర్ఎస్ కూడా ఆక్రోశం వ్యక్తం చేస్తోంది. కేటీఆర్ సీఎం రేవంత్‌కి బహిరంగ లేఖ రాస్తూ.. నియోజకవర్గానికి రావడానికి ముందు నేతన్నల బకాయిలపై, రైతు భరోసాపై స్పష్టత ఇవ్వాలని, గతంలో చేసిన ఆరోపణలకు శ్వేతపత్రం విడుదల చేయాలని నవాల్ విసిరారు. రేపు జరగబోయే ఈ భారీ బహిరంగ సభ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి వరాల జల్లు కురిపిస్తారు? ప్రతిపక్షాల విమర్శలకు నేతన్నల గడ్డపై నుంచి ఎలాంటి సమాధానం ఇస్తారు? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది!

వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రభుత్వ దృష్టికి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అన్ని అంశాలు తీసుకెళ్తాం

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్స్ సబ్య సాచి ఘోష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.టెస్కో, చేనేత జౌళి శాఖ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశం, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్స్ సబ్య సాచి ఘోష్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తో కలిసి ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్లలోని చేనేత, జౌళి రంగం ప్రస్తుత పరిస్థితి, పవర్‌లూమ్ రంగం అభివృద్ధి, వస్త్ర ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వివిధ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమల అభివృద్ధి, కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పన, ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, స్థానికంగా వస్త్ర పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చ జరిగింది.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు రూ. 300 కోట్లకు పైగా బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. జిల్లాలోని 132 మ్యాక్స్ సంఘాలకు గత ఏడాది 6.86 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరలు ఆర్డర్ ఇవ్వగా, ఈ ఏడాది 6.33 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ లు ఇచ్చామని తెలిపారు. స్కూల్ యూనిఫాం గత ఏడాది 1.03 కోట్ల మీటర్ల ఆర్డర్ ఇచ్చామని, ఈ ఏడాది దాదాపు 37 లక్షల మీటర్ల ఆర్డర్ ఇచ్చామని తెలిపారు.పరిశ్రమ బాధ్యులు కార్మికులు ఉపాధి భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేశామని, క్రెడిట్ పై వస్త్ర పరిశ్రమకు అందిస్తున్నామని తెలిపారు. కామన్ ఫెసిలిటీ సెంటర్, తదితర వసతులపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వెల్లడించారు.కార్మికులకు ఉపాధి....సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిరిసిల్లలో ఇందిరా మహిళా శక్తి చీరలతో వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్స్ సబ్య సాచి ఘోష్ తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, టెక్స్టైల్ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. ఇప్పటికే పలు సమస్యలు పరిష్కరించామని తెలిపారు. సమావేశంలో వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యల కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు, జాయింట్ డైరెక్టర్ ఇందుమతి, ఏడీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు